# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

28.11.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 153 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







## యువత వల్లే స్టార్టప్ విప్లవం



- ప్రపంచానికే ఆదర్శం మన యువత
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు
- మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు

04



# రాష్ట్ర అభివృద్ధి ప్రతిబింబించేలా

## తెలంగాణ రైజింగ్-2047 పాలసీ

- ఆర్థికాభివృద్ధిని 3 రీజియన్లుగా విభజించాలి
- భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలి
- గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష
- పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ



**హైదరాబాద్ :** రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీ డాక్యుమెంట్‌లో కనిపించాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 3 రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకాన మీ, పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా విభజించుకోవాలని సూచించారు. ఈ మూడు రీజియన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో డాక్యుమెంట్‌లో పొందుపరచాలన్నారు. వాస్తవిక దృక్పథం కనిపించేలా డిజైన్లు ఉండేలా జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌పై రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏళ్లకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం చెప్పారు. వైద్యం, విద్య, టెక్నాలజీ, జీసీసీలు, ఫార్మా, అగ్రికల్చర్‌తో

మిగతా 2 లో



## ఇమ్రాన్‌ఖాన్ క్షేమం

- మృతి వార్తలను ఖండించిన పాక్ జైలు అధికారులు

04

## 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

- సింగిల్ బెంచ్ ఉత్తర్వులు కొట్టివేత
- ఉత్తర్వులను సస్పెండ్ చేసిన ధర్మాసనం
- తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా




02

## ఎస్సీ, ఎస్టీల మాదిరి దివ్యాంగులకు రక్షణ

- కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం



02



## ఎన్‌బీడబ్ల్యూ జారీ చేస్తాం

- బతుకమ్మకుంట కేసులో కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం
- హైడ్రా చీఫ్‌కు హైకోర్టు హెచ్చరిక
- డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం

02


## కుంభకోణానికి ఆస్కారమే లేదు

- ఇండస్ట్రీయల్ పాలసీ దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ :** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా

మిగతా 2 లో



## బంగాళాఖాతంలో మరో తుఫాన్

### తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం

శ్రీలంక తీరంలో బలపడుతున్న వాయుగుండం

ఏపీలో వర్షాలు కురుస్తాయని హెచ్చరిక

4



## మళ్లీ గెలుస్తాం.. కేసీఆర్‌ను సీఎంను చేస్తాం

- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం.. అధికారంలోకి వస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు.

## అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్

- అసత్య ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం
- బీసీ రిజర్వేషన్లపై చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరం
- కేటీఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన మంత్రి సీతక్క

03



## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

2



# ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

**డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్**

**హైదరాబాద్, నవంబర్ 27:** దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50మంది నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకున్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్ను పూర్తి చేశారు. ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఢిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది. ముందస్తు పక్కా సమాచారంతో ఈగిల్ బృందం అక్కడి పోలీసుల సహకారంతో దీనిని చేపట్టింది. నైజీరియన్లను విచారిస్తే మరిన్ని వివరాలు రాబట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# సిగాచీ ఘటన చిన్నదా?

**54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు**

**పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం**

**డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం**

**హైదరాబాద్, నవంబర్ 27:** సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# కేసీఆర్ ఓఎస్డీని విచారించిన సిట్

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ • 2 గంటల పాటు కొనసాగిన విచారణ**

**హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మరో గ్రామం ఏకగ్రీవం

**ఆదిలాబాద్ జిల్లా తేజాపూర్ ఏకగ్రీవానికి అంగీకారం**

**ఆదిలాబాద్, నవంబర్ 27:** తెలంగాణ పల్లెల్లో ప్రజాస్వామ్య ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో రాష్ట్రం మొత్తం ఎన్నికల వాతావరణం లోకి ప్రవేశించింది. దీనితో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ పక్రియ ప్రారంభమయ్యింది. నామినేషన్ రోజు మరో సర్పంచ్ ఏకగ్రీవమయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తేజపూర్ గ్రామపంచాయతీకి పరిధిలోని సాలెగుడా, డోబ్బిగూడ , తేజపూర్ గ్రామ పటేల్‌ల ఆధ్వర్యంలో సమావేశమై స్వచ్ఛందంగా ఎన్నికలు నిర్వహించకుండా కోవా రాజేశ్వర్‌ను సర్పంచ్‌గా మరో 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. మరోవైపు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల పక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు.

# అభివృద్ధి ప్రతిబింబించేలా డాక్యుమెంట్

మొదటి పేజీ తరువాయి

పాటు వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), స్టార్టప్, ఎంఎస్ఎంఈలు, టూరిజం, ఎగుమతులు వంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలక రంగాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, సులభతర అనుమతులు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారుల మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయన్నారు. ఈ బలాలే పునాదిగా మరింత పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండాలని సీఎం సూచించారు. మూసీ పునరుజ్జీవం, హైదరాబాద్‌లో 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావడంతో పాటు.. గ్రామాల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన రోడ్లు, సౌర విద్యుత్ వెలుగులతో విలేజ్



2.0 లక్ష్యంతో పనిచేసేలా ప్రణాళిక చేసినట్లు అధికారులు వివరించారు. రీజినల్ రింగ్ రోడ్డు, హై-స్పీడ్ మొబిలిటీ కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్, నాలుగు ఇండస్ట్రియల్ కారిడార్లు, 11 రేడియల్ రోడ్లు, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును డాక్యుమెంట్‌లో వివరించనున్నట్లు తెలిపారు.

# కుంభకోణానికి ఆస్కారమే లేదు

మొదటి పేజీ తరువాయి

మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రియల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి



కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

# పంచాయితీ ఎన్నికల లీగల్ సెల్ ఏర్పాటు

**హైదరాబాద్,నవంబర్27:** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్‌లో ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ లీగల్ సెల్‌ను ముగ్గురు సూపరిండెంట్ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తుంటారు. ఎన్నికల్లో రిజర్వేషన్లను సవాలు చేస్తూ కోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో లీగల్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలు నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేసే విధంగా, ఎన్నికల పక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా వెంటనే చర్యలు తీసుకునేలా జిల్లాలతో లీగల్ సెల్ సమన్వయం చేయనుంది. కేసులకు సంబంధించిన వివరాలు, సూచనలను 24 గంటల్లోపుగా అదనపు అడ్వొకేట్ జనరల్, గవర్నమెంట్ ప్లీడర్‌కి నివేదించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎన్నికల పక్రియ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయడంతో పాటూ కోర్టు కేసులు ఎన్నికలను ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక సెల్ అన్ని జిల్లాలను సమన్వయం చేస్తుంది.

# గ్రూప్-2 ర్యాంకర్లకు ఊరట

**హైదరాబాద్, నవంబర్ 27:** 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సీజే ధర్మాసనం జారీ చేసింది. 2015 గ్రూప్-2 నియామకాలు రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పును ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పును పిటిషనర్? డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది.గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సీజే ధర్మాసనం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. 2019 అక్టోబర్ 24న చేపట్టిన గ్రూప్ 2 నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక ఈ నెల 17వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్ 2 జవాబు పత్రాల్లో వైట్ నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ చేసిన పార్ట్ బీ పత్రాలను మూల్యాంకనం చేయడం చెల్లదని సింగిల్ బెంచ్ ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్యాంపరింగ్ జరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ వాటిని పక్కన పెట్టకుండా మూల్యాంకనం చేయడం చెల్లదని స్పష్టం చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా చేసిన మూల్యాంకనం ఆధారంగా చేపట్టిన నియామకాలు చెల్లవని రద్దు చేస్తూ మరోసారి మూల్యాంకనం చేసి అర్హుల జాబితాను విడుదల చేయాలని జస్టిస్ నగేశ్ బీమపాక ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అంతా 8 వారాల్లో ముగియాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ అప్పీలు దాఖలు చేశారు. కాగా ఈ అప్పీలు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సరిగ్గా లేవని దీనివల్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నష్టపోవాల్సి వస్తుందని వాదించారు. డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని అన్నీ పరిగణలోకి తీసుకొని టీజీపీఎస్సీ నియామక ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అప్పీలుపై వాదనలు విన్న సీజే ధర్మాసనం సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ జారీ చేశారు. 2016లో మరికొన్ని పోస్టులు కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చారు. వివిధ కేటగిరీల కింద మొత్తం 1,032 పోస్టులకు 2016 నవంబరులో పరీక్షలు నిర్వహించారు. కొంత మంది అభ్యర్థులు వైట్?నర్ ఉపయోగించారని మరికొంత డబుల్ బబ్లింగ్ చేశారని 2017లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసింది. సాంకేతిక కమిటీ హైకోర్టుకు కొన్ని సూచనలు సమర్పించింది. దాని ప్రకారం ఓఎంఆర్ షీట్ లోని పార్ట్ ఏ లో వ్యక్తిగత వివరాలు, బుక్ లెట్ నెంబరుకు సంబంధించి చెరిపివేతలున్నా సమస్య కాదని తెలిపింది.పార్ట్ బీలో 150 ప్రశ్నల విషయంలో వైట్?నర్ వాడినట్లు గుర్తిస్తే ఆ జవాబులను పరిగణలోకి తీసుకోవద్దని సాంకేతిక కమిటీ సూచించింది. దీని ఆధారంగా మూల్యాంకనం చేసి 2019 అక్టోబరులో అర్హుల జాబితా ప్రకటించి నియామకపత్రాలిచ్చారు. ట్యాంపరింగ్ జరిగినా మూల్యాంకనం చేసి అర్హులను ఎంపిక చేశారంటూ మళ్లీ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటీషన్లపై సుదీర్ఘ విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ బీమపాక నియామకాలు రద్దు చేస్తూ ఈనెల 17వ తేదీన తీర్పు వెలువరించారు.

# నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తాం

- బతుకమ్మకుంట కేసులో కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం
- హైడ్రా చీఫ్‌రంగనాథ్‌కు హైకోర్టు హెచ్చరిక
- డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం






**హైదరాబాద్, నవంబర్ 27:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

# నల్లచెరువులో ఆక్రమణలను మేం తొలగించలేదు

**తొలగింపులపై క్లారిటీ ఇచ్చిన హైడ్రా**

**హైదరాబాద్, నవంబర్ 27:** కూకట్‌పల్లి నల్లచెరువు వద్ద బుధవారం తాము ఎలాంటి ఆక్రమణలను తొలగించలేదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) స్పష్టం చేసింది. చెరువు భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, పేదల గుడిసెలంటూ తప్పుడు ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించింది. హైడ్రా అధికారుల కథనం ప్రకారం... చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోకి వచ్చే సర్వే నంబర్ 176లో చెత్త సేకరించేవారు, స్క్రాప్ వ్యాపారులు తాత్కాలిక షెడ్లు వేసుకున్నారు. చెరువు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని వారిని కోరగా, రెండు మూడు రోజుల క్రితమే వారు స్వచ్ఛందంగా తమ షెడ్లను తొలగించుకుని వెళ్లిపోయారు. అయితే, ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న కొందరు కబ్జాదారులు.. సర్వే నంబర్ 180 పేరుతో ఇప్పుడు కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గతంలో ఇక్కడ ఉన్నవారి నుంచి అద్దెలు వసూలు చేసిన వారే, ఇప్పుడు వారిని అడ్డం పెట్టుకుని భూమిని కొట్టేయాలని చూస్తున్నారని హైడ్రా ఆరోపించింది. ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించి, సర్వే నంబర్ 180 కింద తమకు నష్టపరిహారం కావాలని కోరారు. అయితే, తాము ఖాళీ చేయిస్తున్నది సర్వే నంబర్ 176 అని, చెరువులో చెత్త వేయడం వల్ల నీరు కలుషితమవుతోందని హైడ్రా కోర్టుకు వివరించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. సర్వే నంబర్లను సరిచూసి, నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. అసలైన నివాసితులు వెళ్లిపోయిన తర్వాత, కబ్జాదారులు చేస్తున్న చివరి ప్రయత్నమే ఈ గందరగోళమని హైడ్రా స్పష్టం చేసింది.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- మళ్లీ గెలుస్తాం.. కేసీఆర్‌ను సీఎంను చేస్తాం
- అసలు యుద్ధం 2028లో ఉంటుంది
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 27:** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం.. అధికారంలోకి వస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# అబద్ధాలకు అంబాసిడర్ కేటీఆర్

- అసత్య ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం
- బీసీ రిజర్వేషన్ల వ్యాఖ్యలు సత్యదూరం
- కేటీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన సీతక్క



**హైదరాబాద్, నవంబర్ 27:** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్ధాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50శాతానికి మించి ఉండరాదని సుప్రీం కోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీం కోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం, బీసీ రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని వ్యాఖ్యలు చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని... అందు కోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం సీట్లు బీఆర్ఎస్ ఇస్తుందా లేదా చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

# ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ

**పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం**


**పోలీస్ అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, నవంబర్ 27:** రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డీజీపీ డీఎస్ చౌహాన్, మల్టి జోన్- 1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, లీగల్ అడ్వయిజర్ ఇ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేవలం వారం రోజులే గడువు

- వక్ఫ్ ఆస్తుల నమోదుకు ఏఐఎంపీఎల్‌బీ అత్యవసర విజ్ఞప్తి
- డిసెంబర్ 5లోగా ఉమ్మిద్ పోర్టల్‌లో ఆస్తులు నమోదు చేయండి
- మౌలానా ముజాద్దిది పిలుపు




**న్యూఢిల్లీ, నవంబర్ 27:** : భారత ప్రభుత్వ ఉమ్మీద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తులను నమోదు చేయడానికి గడువు చాలా తక్కువగా ఉందని, కేవలం ఒక వారం మాత్రమే మిగిలి ఉందని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ (ఏఐఎంపీఎల్‌బి) జనరల్ సెక్రటరీ మౌలానా ముహమ్మద్ ఫజల్ ఉర్ రహీం ముజాద్దిది భారతదేశంలోని ముస్లింలందరికీ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 5, 2025 గడువును పొడిగించడానికి బోర్డు అన్ని స్థాయిల నుండి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఈ గడువులో ఎటువంటి మార్పు లేకపోతే, ఉమ్మిద్ పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల నమోదు చాలా తక్కువగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలోని ముస్లింలందరూ దీనిపై వెంటనే దృష్టి పెట్టడం చాలా అవసరం అని ఆయన పేర్కొన్నారు. ముస్లింలందరూ తమ ఎండోమెంట్ ఆస్తులను వీలైనంత త్వరగా ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, ఈ విషయంలో చురుకైన ఆసక్తి చూపాలని, మిగతా అన్ని పనులను వదులుకుని ఈ గొప్ప కార్యానికి పూర్తి మద్దతు ఇవ్వాలని మౌలానా ముజాద్దిది కోరారు. జిల్లా/బ్లాక్, పంచాయతీ స్థాయిలో ఈ పని క్రమం తప్పకుండా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అప్పుడే మన పూర్వీకులు దానం చేసిన ఆస్తులను మనం రక్షించుకోగలుగుతామని, దీని ప్రాముఖ్యతను గ్రహించకపోతే పెద్ద నష్టం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ పనిని ప్రాధాన్యతా ప్రాతిపదికన పూర్తి చేయాలని, అలాగే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎండోమెంట్ ఆస్తులను కాపాడటానికి, రక్షించడానికి మనకు ధైర్యాన్ని ఇవ్వాలని, ఈ ఆస్తిపై చెడు దృష్టి ఉన్నవారిని అడ్డుకోవాలని ప్రార్థనలు కూడా ఏర్పాటు చేయడం అవసరం అని తెలిపారు.

# 3న జర్నలిస్టుల మహా ధర్నా

**హైదరాబాద్, నవంబర్ 27:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ గురువారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపై, సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించిన, కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి పట్ల మాసాబ్ ట్యాంక్, హైద్రాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3న ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించడం జరిగిందన్నారు. అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పాల్గొనాలని కోరారు.

# బీఆర్ఎస్, బీజేపీ బీసీ ద్రోహులు

**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్,నవంబర్27:** బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీసీల కోసం పోరాడేది తాము మాత్రమేనని, ఇతర పార్టీలు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం మొసలి కన్నీళ్లు కారు-స్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు.. బీఆర్ఎస్, బీజేపీ. బలహీనవర్గాల ద్రోహులు అని మండిపడ్డారు.. గతంలో ఇతర రాష్ట్రాల్లోన్రూ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ, ఈ పరిమితిని అధిగమించేందుకు ప్రభుత్వం సేకరించిన డాటా, నివేదికలు ఆధారంగా కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. అసలు బసి కోటాపై కోర్టులో ఇంప్లీడ్ ఎందుకు కాలేదు? అని పొన్నం ప్రశ్నించారు.. సిగ్గులేకుండా బయట విమర్శలు చేసే బీఆర్ఎస్ నాయకులు కోర్టులో మాత్రం లేరు అని మంత్రి ఆరోపించారు. కోర్టులో రిజర్వేషన్ నిలిపేస్తే బీఆర్ఎస్ నేతలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అటు.. బీసీ రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు తొలగించేందుకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న నిధులు ఇప్పించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నం చేయడం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు 42? రిజర్వేషన్లతోనే జరపాలన్న ఆలోచన ఉందని తెలిపారు పొన్నం.. ఇక బీసీ సర్వేలో పాల్గొనని పార్టీలకు మాట్లాడే నైతిక హక్కు లేదని పొన్నం తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రంలో మా ప్రభుత్వం ఉంటే గంటల్లో బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేదన్న ఆయన.. మేము కోర్టులో చేస్తున్న పని మీకూ తెలుసు. తెలిసీ మాపై ఆరోపణలు చేయొద్దు. సలహాలు ఇవ్వండి.. తీసుకుంటాం.. కానీ, రాజకీయ పార్టీల ఒత్తిడికి లోనవ్వొద్దు అని సచించారు.. బీజేపీ?బీఆర్ఎస్ బీసీ ద్రోహులు అని మండిపడ్డారు పొన్నం.. బలహీన వర్గాల పట్ల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అన్యాయం చేశాయని తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యాంగం ఏం చెబుతుందో తెలియకపోతే తెలుసుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో వారికి హక్కుగా రిజర్వేషన్ ఇవ్వాలి.. బీసీ సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం అని వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షస పాలన

**చట్టాలను బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. ■ ఆర్ఎస్ ప్రవీణ్**



**హైదరాబాద్,నవంబర్ 27 :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్‌డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్‌లు టాస్క్‌ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్‌ని అరెస్ట్ చేయలేదన్నారు. అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్‌లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే రూ.50 కోట్లకు పెంచడం అవినీతి కాక మరేమిటన్నారు. ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్ట్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. రాజేశ్‌కు నేర చరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని, త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. తన కుమారుడి ఆరోగ్యం బాగాలేదని రాజేశ్ తల్లి ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని, నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయనను అప్రూవర్‌గా తీసుకుని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారన్నారు. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి భట్టి, వివేక్, రాజనర్సింహ ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు.




సంపాదకీయం

# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు!

మరో తుఫాన్ ద్వితాహ్ దూసుకుని వస్తోంది. అది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందో అన్న బెంగపట్టుకుంది. తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణుకుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏ ఒక్క రైతుకు సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాన్లు వస్తున్నాయంటే రైతులకు కన్నీరు రావడంతో పాటు, కంటిమీద కునుకు లేకుండా పోతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచేస్తున్నారు. అటు కేంద్రం ఆలస్యంగా సర్వే బృదాలను పంపడం, వారు లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లోకి పడుతుందో తెలియని దుస్థితి ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా అమ్ముకునే దుస్థితిలో ఉన్నారు. తుఫాన్ రానుందన్న హెచ్చరికలతో ధాన్యం నూర్పి అమ్మకాలు సాగిస్తున్నారు. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో రకంగా నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి దాపురించింది. ప్రతి ఏడాది రాష్ట్రంపై తుపాన్లు విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన మొంథా తుపాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేకమందికి సరైన పరిహారం అందడం లేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగా ఉంటున్నాయి. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుపాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమౌతోందని, ముందస్తు హెచ్చరికలు చేస్తున్నా, నష్టాన్ని నివారించలేకపోతున్నామంటూ కేంద్ర బృందానికి సిఎం చంద్రబాబు కూడా చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించినప్పటికీ, పంట నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. పైగా వాతావరణ మార్పుల కారణంగా విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షం కురవడం, వాగులు, వంకలు పొంగి అనూహ్య వరదలు చోటు చేసుకోవడం, విపరీతమైన వేగంతో గాలి వీచడం వంటి వైపరీత్యాలు సాధారణంగా మారుతున్నాయి. దీంతో నష్టం భారీగా పెరుగుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నిజానికి మొంథా తుపాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రాష్ట్రంలోని 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుపాను బారినపడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తుపాను కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులైనారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగి, 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టమూ ఉంది. అయితే, ప్రభుత్వం రూపొందించిన ఈ లెక్కల మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు రూపొందించిన నివేదికలో వ్యవసాయం, మత్స్యకార, చేనేత, పశు సంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రహదారులు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బ తిన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, తీరప్రాంతంలో సముద్ర కోత నివారణ పనుల కోసం ఉప్పాడకు రూ.323 కోట్లు, విశాఖ సమీప ప్రాంతాలకు రూ.203 కోట్లు, శ్రీకాకుళం ప్రాంతానికి రూ.98 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. పంటల బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారంటూ కౌలు రైతులు అనేకచోట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే నష్టం అంచనా కోసం కేంద్ర బృంద త్వరగా పర్యటించి, అంచనాలు వేసినా అవి డబ్బురూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగానే స్పందించిది. అయితే, ఇదొక్కటే చాలదు. కేంద్ర బృందం పర్యటించినంత మాత్రాన నిధులు ఇచ్చినట్లు కాదు. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తుల సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో, కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి. ఈ నేపథ్యంలో విపత్తు అంచనాలు లెక్కకట్టేందుకు వచ్చే కేంద్ర బృందం పర్యటన తరువాతైనా కేంద్రం ఉదారంగా స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన తక్షణ సాయాన్ని వెంటనే విడుదల చేయడంతో పాటు, పూర్తిస్థాయి పరిహారాన్ని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయగలగాలి. హుద్‌హుద్ తుపాన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలురైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! ఆ మేరకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సిద్ధపడాలి. అలాగే ఇందుకోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలి. ప్రత్యేక నిధి ఉంటే తుపాన్ల సమయంలో నష్టపోయిన రైతులకు, ప్రజలను తోణం అదుకునే వీలుంటుంది.

# బంగాళాఖాతంలో మరో తుఫాన్

- తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం
- శ్రీలంక తీరంలో బలపడుతున్న వాయుగుండం
- ఏపీలో వర్షాలు కురుస్తాయని హెచ్చరిక



**విశాఖపట్నం, నవంబర్ 27:** నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టుల్లో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. కానీ గత నాలుగు రోజులుగా ఈ తీవ్రత తగ్గింది.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

- ప్రపంచానికే ఆదర్శం మన యువత
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు
- మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు




**న్యూఢిల్లీ, నవంబర్ 27:** భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు

**రావల్పిండి జైలు అధికారుల వెల్లడి**



**రావల్పిండి, నవంబర్ 27:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ జైల్లో మరణించారంటూ సోషల్ మీడియాలో వ్యాపించిన వదంతులపై రావల్పిండిలోని అడియాలా జైలు అధికారులు స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని గురువారం స్పష్టం చేశారు. ఆయన్ను జైలు నుంచి ఎక్కడికీ తరలించలేదని, ప్రస్తుతం తమ వద్దే ఉన్నారని తెలిపారు. జైలు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో, "ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి తరలించారనే కథనాల్లో వాస్తవం లేదు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు, అవసరమైన పూర్తి వైద్య సంరక్షణ అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ వదంతులపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, ఇమ్రాన్‌తో ఆయన కుటుంబ సభ్యుల భేటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ సోదరీమణులను ఆయన్ను కలిసేందుకు అనుమతించకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. తమ సోదరుడిని కలిసేందుకు అనుమతించకపోవడంతో ఇమ్రాన్ సోదరీమణులు అలీమా ఖాన్, నూరీన్ ఖాన్, ఉజ్మా ఖాన్ మంగళవారం అడియాలా జైలు బయట గంటల తరబడి నిరసన చేపట్టారు. "లోపల ఏం జరుగుతోందో ఎవరికి తెలుసు? బహుశా ఇమ్రాన్‌ను వేరే చోటుకు తరలించి ఉండవచ్చు. అందుకే మమ్మల్ని కలవనివ్వడం లేదు" అని అలీమా ఖాన్ అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో అరాచక పాలన నడుస్తోందని ఆమె విమర్శించారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో అధికారం కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్, అవినీతి, ఉగ్రవాదం వంటి పలు కేసుల్లో 2023 ఆగస్టు నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే.

# జవాబుదారీతనం తప్పనిసరి

**ఆన్‌లైన్ కంటెంట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు.

# ఎస్సీ, ఎస్టీల మాదిరి దివ్యాంగులకు రక్షణ

**కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం**

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సు ప్రీం కోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేం దుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సు ప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

# మీకు హైబీపీ, డయాబెటిస్ రెండూ ఉన్నాయా..?

## అయితే ఈ 3 రకాల ఆకులను తినండి..!

హైబీపీ, డయాబెటిస్ అనేవి ప్రస్తుతం చాలా మందికి బద్ధ శత్రువులుగా మారాయి. ఇవి రెండు మాత్రం ఒకదానికొకటి మిత్రులుగా ఉంటాయి. ఒక సమస్య ఉన్నవారికి మరొకటి సైతం కచ్చితంగా కొంత ఆలస్యంగానైనా వస్తోంది. దీంతో ఇవి రెండూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. బీపీ, షుగర్ రెండూ ఉన్నాయంటే అలాంటి వారు తమ ఆరోగ్యం పట్ల మిక్కిలి శ్రద్ధ వహించాల్సి వస్తోంది. ఈ రెండింటికి సంబంధించిన మందులను రోజూ క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే డాక్టర్లు సూచించినట్లుగా ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాలి. రోజూ వ్యాయామం చేయాలి. అలా అన్ని జాగ్రత్తలను పాటిస్తుంటేనే ఈ రెండింటినీ నియంత్రించేందుకు వీలవుతుంది. అయితే ఈ రెండు సమస్యలకు కామన్‌గా పనిచేసే ఆకులు కొన్ని ఉన్నాయి. వీటిని రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.



**తులసి..**

తులసి మొక్క అందరి ఇళ్లలోనూ ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. తులసి ఆకులను రోజూ తీసుకుంటే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తులసి ఆకులను రోజూ ఉదయం పరగడుపునే నాలుగైదు నమిలి తింటుండాలి. లేదా 1 టీస్పూన్ తులసి ఆకుల రసాన్ని ఉదయం పరగడుపున తాగుతుండాలి. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా బీపీ, షుగర్ రెండింటికీ తులసి ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. కనుక ఈ రెండు సమస్యలు ఉన్నవారు తులసి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచడంలో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. తులసి ఆకులను తినడం వల్ల పలు ఇతర వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గుతాయి.

**కరివేపాకులు..**

ఇక బీపీ, షుగర్ రెండింటికీ పనిచేయడంలో కరివేపాకులు కూడా ఎంతో మేలు చేస్తాయి. కరివేపాకులను మనం నిత్యం కూరల్లో వేస్తుంటాం. కానీ కరివేపాకులు డయాబెటిస్‌ను తగ్గించడంతోపాటు బీపీని నియంత్రణలో ఉంచగలవు. రోజూ 10 కరివేపాకులను ఉదయం పరగడుపునే నేరుగా అలాగే తింటుండాలి. లేదా వాటి రసాన్ని తీసి అయినా తాగవచ్చు. కరివేపాకుల పొడిని నీరు లేదా మజ్జిగలో కలిపి తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. కరివేపాకులను రోజూ తినడం వల్ల బీపీ తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచవచ్చు. అలాగే ఈ ఆకులతో ఇంకా అనేక ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. గ్యాస్ ఉండదు. శరీరానికి ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఇలా కరివేపాకులతో ఇతర లాభాలను కూడా పొందవచ్చు.

**వేపాకులు..**

డయాబెటిస్, బీపీని నియంత్రించడంలో వేపాకులు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ వేపాకుల రసాన్ని తాగాలి. లేదా వేపాకులను 3, 4 తీసుకుని కడిగి నేరుగా కూడా తినవచ్చు. వేపాకులను నీటిలో వేసి మరిగించి కూడా తాగవచ్చు. వేపాకులను తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తసరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. వేపాకులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తింటే షుగర్ లెవల్స్ తగ్గడంతోపాటు షుగర్ కారణంగా వచ్చే ఇతర వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. చర్మంపై ఉండే గాయాలు, పుండ్లు మానుతాయి. ఇక వేపాకులను తినడం వల్ల పలు ఇతర లాభాలు కూడా కలుగుతాయి. వీటిని తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆకులను రోజూ తింటుంటే బీపీ, షుగర్ లు రెండింటికీ కామన్‌గా పనిచేస్తాయి. దీంతో ఎంతో ఉపయోగం ఉంటుంది.



## ఈ విత్తనాల గురించి మీకు తెలుసా..?

### ఎన్నో అద్భుతమైన లాభాలను అందిస్తాయి..!

మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మనకు అనేక పోషకాలను అందించే విత్తనాలు, గింజలు మనకు చాలానే అందుబాటులో ఉన్నాయి. అయితే దాదాపు అన్ని రకాల గింజలు, విత్తనాల గురించి చాలా మందికి తెలుసు. కానీ కొన్ని రకాల విత్తనాల గురించి ఇంకా చాలా మందికి అవగాహన లేదు. అలాంటి విత్తనాల్లో కాలోంజి విత్తనాలు కూడా ఒకటి. వీటినే నైగెల్లా సీడ్స్ అని కూడా పిలుస్తారు. అయితే వీటిని చాలా మంది నల్ల జీలకర్రగా భావిస్తారు. కానీ నల్ల జీలకర్ర వేరు, కాలోంజి విత్తనాలు వేరు. నల్ల జీలకర్ర చూసేందుకు సాధారణ జీలకర్ర మాదిరిగానే ఉంటుంది. కానీ సాధారణ జీలకర్రతో పోలిస్తే కాస్త నలుపు రంగులో ఉంటుంది. ఇక కాలోంజి విత్తనాలు లావుగా నల్లగా ఉంటాయి. కనుక నల్ల జీలకర్ర, కాలోంజి విత్తనాలు వేరే అని చెప్పవచ్చు. ఇక కాలోంజి విత్తనాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

**ఆర్థరైటిస్ సమస్యకు..**

కాలోంజి విత్తనాలను తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం లభిస్తుంది. ఈ విత్తనాలను తినడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించుకోవచ్చు. దీంతో వాపులు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. ఈ విత్తనాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఆస్తమా, దగ్గు, జలుబు, అలర్జీల వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి.

**కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..**

ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అలాగే ఈ విత్తనాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. అందువల్ల హైబీపీ ఉన్నవారికి ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. ఇక ఈ విత్తనాలను తినడం వల్ల లివర్ పనితీరు సైతం మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే కొవ్వులు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోయి లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ విత్తనాలను తింటుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ముఖ్యంగా జీర్ణాశయ, చర్మ సంబంధిత ఇన్‌ఫెక్షన్లను, వ్యాధులను తగ్గించుకోవచ్చు.

**చర్మ సమస్యలకు..**

ఈ విత్తనాలను తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కాలోంజి విత్తనాలను శిరోజాలు, చర్మానికి సైతం ఉపయోగించవచ్చు. ఈ విత్తనాల నుంచి తయారు చేసే నూనె మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీన్ని అనేక రకాల చర్మ సమస్యలకు ఔషధంగా ఉపయోగించవచ్చు. ఈ నూనెను రాయడం వల్ల ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలు, ఇతర చర్మ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ఇక ఈ విత్తనాలు కాస్త చేదుగా, ఘాటుగా ఉంటాయి. కనుక వీటిని నేరుగా తినలేరు. కాబట్టి వీటిని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా వీటిని పొడిగా చేసి మీరు తినే వంటకాలపై చల్లి తినవచ్చు. ఈ విధంగా కాలోంజి విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

## రోజూ ఈ ఒక్క కూరగాయ తింటే చాలు..

# బరువు తగ్గడం సులభం!

బరువు తగ్గడానికి చాలా మంది వివిధ పద్ధతులను ప్రయత్నిస్తారు. క్రమం తప్పని వ్యాయామం, ఆహారం తక్కువగా తినడం వంటివి చేస్తారు. ఇంకొంత మంది బరువు తగ్గడానికి చాలా డబ్బు కూడా ఖర్చు చేస్తారు. అయితే, కొన్ని కూరగాయలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. అలాంటి కూరగాయలలో ఒకటి సొరకాయ. ఇది పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. కేలరీలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల, ఇది బరువు తగ్గించడంలో ఎంతగానో సహాపడుతుంది.





**సొరకాయ వల్ల కలిగే ప్రయోజనాలు**

సొరకాయలో 90 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సొరకాయలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, అందుకే కొంచెం తిన్నా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఫలితంగా, ఆకలి తగ్గుతుంది. సొరకాయలోని విటమిన్లు, ఖనిజాలు జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, సొరకాయ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**సొరకాయ రసం**

చాలా మంది సొరకాయను కూరగా తింటారు. కానీ మీరు దానిని రసంగా కూడా తీసుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు ఉదయం సొరకాయ రసం తాగాలి. ఉదయం సొరకాయ రసం తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. సొరకాయ రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోజంతా చురుకుగా ఉంటారు. రసంతో పాటు, దీనిని సూప్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి**

సొరకాయ ఆరోగ్యానికి మంచిది, కానీ నిపుణులు దానిని తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. కొన్ని సొరకాయలు చేదు రుచిని కలిగి ఉంటాయి. చేదు సొరకాయ తినకూడదు, ఎందుకంటే ఇది విషాన్ని కలిగిస్తుంది. కాబట్టి, దానిని కూరగా లేదా సలాడ్‌గా తినే ముందు రుచి చూడండి. రుచిగా ఉంటేనే తినండి. అలాగే, తక్కువ పరిమాణంలో సొరకాయను తినడం మంచిది. రక్తపోటు ఉన్నవారికి కూడా ఇది మంచిది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు, గర్భిణీ స్త్రీలు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సొరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

## కడుపు ఉబ్బరం.. ఈ పానీయం తాగితే చాలు.!

ప్రస్తుత కాలంలో చాలా మందిలో జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అందులో ఉబ్బరం ఒకటి . దీనివల్ల శ్వాస సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి, దీనిని నియంత్రించడానికి, వివిధ రకాల మందులు తీసుకుంటారు. కానీ ఈ సమస్యను కొన్ని ఇంటి నివారణల ద్వారా పరిష్కరించవచ్చు. తిన్న తర్వాత ఉబ్బరం అనిపించడం సర్వసాధారణం. అయితే, మీరు ఈ సమస్య నుండి ఈ పానీయంతో ఈజీగా ఉపశమనం పొందవచ్చు.

**ఏం చేయాలంటే..**

1-2 టీస్పూన్ల చక్కెర, 1 ముక్క అల్లం.
4-5 పుదీనా ఆకులు

కొద్దిగా నిమ్మరసం తీసుకొని ఈ పదార్థాలను ఒక గ్లాసు వేడి నీటిలో కలపండి. తర్వాత నీటిని 5 నిమిషాలు మూత పెట్టి ఉంచండి. తర్వాత నీటిని వడకట్టి నెమ్మదిగా తాగండి.



ఈ పానీయం వాయువును బయటకు పంపడంలో సహాయపడతుంది. అల్లం జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. గుండెల్లో మంటను తగ్గిస్తుంది. పుదీనా శరీరాన్ని చల్లబరుస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. నిమ్మకాయ శరీరం నుండి అదనపు సోడియం, హానికరమైన అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. అందువల్ల, ఈ పదార్థాలన్నింటినీ గోరువెచ్చని నీటితో కలిపి, తరువాత తీసుకోవడం వల్ల ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.



## నేడు జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

**నేటి సాక్షి, సిరిసిల్ల:** సమగ్ర శిక్ష సహకారంతో జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలోని రంగినేని ట్రస్ట్‌లో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సిలివేరి సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు టెస్ట్ ఉంటుందన్నారు. అనంతరం ఇంద్రజాల ప్రదర్శన, కళాకారులతో పాటలు, ముఖ్య అతిథుల సందేశాలు, సర్టిఫికెట్ల ప్రధానం ఉంటుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు వారి టీచర్ల ద్వారా సకాలంలో టెస్ట్‌కు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులకు భోజన వసతి కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాజన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, కోశాధికారి మెడపట్ల కిషన్ తదితరులున్నారు.

## జిల్లాకు చేరుకున్న సాధారణ, వ్యయ పరిశీలకులు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు పీ రవి కుమార్, కే రాజ్ కుమార్ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అధికారులు జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించే అవకాశం ఉంటుంది.

## కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**నేటి సాక్షి, సిరిసిల్ల:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రవి కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను పరిశీలించి, ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ప్రకాష్, డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

**నేటి సాక్షి, జగిత్యాల:** డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓగా పదోన్నతి పొందిన డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి గురువారం కలెక్టర్ బీ సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన జైపాల్ రెడ్డిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ‘చిమ్మ చీకట్లో’ పూదోట మల్లన్న జాతర!

- 2 గంటలపాటు నిలిచి’పోయిన’ విద్యుత్ సరఫరా
- స్పందించని విద్యుత్ శాఖ ఏడీఈ, ఏఈ, లైన్ మేన్
- ట్రాన్స్ ఫార్మర్ ఎక్కి ఫీజు వేసిన అయిలాపూర్ రైతు
- ఏదైనా తేడా కొట్టి ‘ప్రాణం’ పోతే? బాధ్యులెవరు?
- కోరుట్లలో జరిగిన ప్రమాదంతో గుణపాఠం నేర్చుకోని వైనం
- కోరుట్ల విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు







**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** ‘మావి కాని ప్రాణాలు ఉంటేనేం.. పోతేనేం’.. అని నిర్లక్ష్యంగా ఉండే డిపార్టమెంట్‌లో విద్యుత్ శాఖ మొదటిస్థానంలో ఉంటుంది. కరెంట్ బిల్లులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ.. కరెంట్ సరఫరా చేయడంలో ఉండదు.! అందులోనూ.. ప్రత్యేకంగా చెప్పాలంటే ‘విద్యుత్ అధికారుల బాధ్యత’ల విషయంలో ‘ఎస్కేపింగ్’ ధోరణీ మరీ టూమచ్.! ‘ప్రాణాలు’ పోతాయని తెలిసుండి కూడా లైట్ తీసుకుంటారు.. ‘పోయినా’ కూడా పెద్దగా పట్టించుకోరు. ఇదిగో ఇలాంటి ‘నిర్లక్ష్యపు’ సంఘటనకు మరోసారి మాకు మేమే సాటి అని నిరూపించుకున్నారు కోరుట్ల ‘ట్రాన్స్ కో’ అధికారులు.

### జాతరలో ‘వెలుగులు’ నింపిన రైతు!

కోరుట్ల మండలం అయిలాపూర్ లో రెండు రోజులుగా ‘పూదోట మల్లన్న జాతర’ జరుగుతోంది. అయితే.. జాతరంటేనే వెలుగు జిలుగులతో జిగేల్మంటది. అలాంటి జాతరలో కరెంట్ పోయి రెండు గంటలపాటు ‘చిమ్మ-చీకట్లో’ జాతర కళతప్పింది.! కరెంట్ సరఫరా నిలిచిపోయింది సార్.. చీకట్లో ఉన్నాం.. ఫీజు పోయిందేమో చూడండి.. అని ఫోన్ చేస్తే లైన్ మేన్.. ఏఇ.. ఏడిఇలు ఎవరూ స్పందించక పోవడం విచారకరం. దీంతో ‘కాస్త’ కరెంట్ పని తెలిసిన ‘ఓ-రైతు’ ముందుకొచ్చి ‘ట్రాన్స్ ఫార్మర్’ ఎక్కి ఫీజు వేసి జాతరలో వెలుగులు నింపాడు.!

### ప్రాణాలు ‘పోతే’ ఎవడు గ్యారంటీ.?

వారంతా వేలల్లో.. లక్షల్లో జీతాలు పొందే ‘ట్రాన్స్ కో అధికారులు’ వారు! కానీ, బాధ్యతల నిర్వహణలో ‘తాబేలు’ లాగా బ్రాండ్ అంబాసిడర్లు.! జాతరలో కరెంట్ పోయింది.. చిమ్మచీకట్లో ఉన్నాం.. లైన్ మేన్ కు ఫోన్ చేస్తే.. ఫోన్ ఎత్తలేదు. లైన్ మేన్ పై ఫిర్యాదు చేద్దామని ఏఈకి ఫోన్ చేస్తే.. ట్రై చేయగా.. చేయగా.. ఫోనెత్తి నేను ‘లీవ్’లో ఉన్నానని చావుకబురు చల్లగా చెప్పేశారు. ఇక తిక్కరేగిన జనాలు ఏడిఇకి చెబుదామంటే.. రెండు రోజుల నుంచి ఆయన ఫోన్ అటెండ్ చేయకపోవడం గమనార్హం. మరి వీరికి ‘డిపార్ట్మెంట్’ ఫోన్ నెంబర్లు ఎందుకు ఇచ్చినట్టు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీరికి డిపార్ట్‌మెంట్ వారి ఫోనే గాకుండా.. పర్సనల్ ఫోన్ కూడా అదనంగా ఉంటుంది. ఏ నెంబర్ కు ఫోన్ చేసినా ‘అటెండ్’ చేయకపోవడం గమనార్హం. ఇలాంటి వేలాదిమంది భక్తులు హాజరయ్యే ‘ప్రజా కార్యక్రమానికి’ విద్యుత్ అధికారుల సేవలు అందుబాటులో ఉండాలి. కానీ, వీరు చేసిందేమిటని జనాలు ప్రశ్నిస్తున్నారు. చీకట్లో పిల్లలు.. మహిళలు.. వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని.. ఏమైనా అఘాయిత్యాలు గానీ జరిగితే?.. నగలు.. నగదు పోతే.? పరిస్థితి ఏంటని ప్రజలు మండిపడ్డారు. ఇవన్నీ గ్రహించి.. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై విసిగిపోయిన గంగారెడ్డి అనే ఓ రైతు ముందుకొచ్చి ట్రాన్స్ ఫార్మర్ ఎక్కి ఏం జరిగిందో తెలుసుకుని ‘ఫీజు’ వేశారు.! అయితే.. సరిగ్గా అదే సమయంలో ‘లోపం’ ట్రాన్స్ ఫార్మర్ వద్ద కాకుండా ‘పై నుంచి’ జరిగి..అతను ట్రాన్స్ ఫార్మర్ మీద ఉన్నప్పుడు ‘కరెంట్’ వస్తే? అతని ప్రాణాలకు గ్యారంటీ ఎవరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కోరుట్ల వినాయక విగ్రహాల తయారీ కేంద్రాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెంది 9 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటనలో 16 మంది విచారణ ఎదుర్కొంటున్నా ఇంకా వీరు గుణపాఠం నేర్చుకున్నట్టు లేరన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోసారి అలాంటి సంఘటన పునరావృతమైతే బాధ్యులెవరన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.!



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల

### ముత్తూట్ ఫిన్ కార్ప్ కస్టమర్‌కు గిఫ్టు అందజేత

**నేటి సాక్షి, వనపర్తి టౌన్:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ముత్తూట్ ఫిన్ కార్ప్ లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ముత్తూట్ ఫిన్ కార్ప్ రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల అన్నారు. గురువారం వనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా అపోలో ఫార్మసీపై ఉన్న ముత్తూట్ ఫిన్ కార్ప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మలకు బ్రాంచ్ మేనేజర్ నరసింహ బొకేతో స్వాగతం పలికారు. గత నెల అక్టోబర్ 15న కేతావత్ దేవిసింగ్ అనే కస్టమర్ గోల్డ్ లోన్ రూ100025 తీసుకున్నారు. ఆ వ్యక్తికి కాంటెస్ట్ లో విన్ అయ్యినందున వాషింగ్ మిషన్ గిఫ్ట రావడంతో కస్టమర్ కు బ్రాంచ్ మేనేజర్ నరసింహ తెలియజేశారు. అనంతరం గురువారం వనపర్తి ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాఫీ విత్ ముత్తూట్ కార్యక్రమంలో కస్టమర్లను ఉద్దేశించి రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కొమ్మల మాట్లాడుతూ.. ముత్తూట్ ఫిన్ కార్ప్ లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ సంస్థలో అతి తక్కువ డబ్బుతో ఇన్సూరెన్స్ ప్రీమియం లభిస్తుందని , ఎన్నో వివిధ సేవలు బిజినెస్ లోను గోల్డ్ లోను ,హోమ్ లోన్, పాన్ కార్డ్ ,ఇన్సూరెన్స్ సేవలను వినిగించుకోవాలని ఆయన అన్నారు. . ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ... పర్సనల్ యాక్సిడెంట్ ప్రీమియం కేవలం రూ.79కే ఒక సంవత్సరం లభిస్తుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల మధ్య వయసు ఉన్న బ్యాంకు ఖాతాదారులందరికీ ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. కాంటెస్ట్‌లో విన్ అయినా కేతావత్ దేవిసింగ్ కు శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి వాషింగ్ మిషన్ గిఫ్ట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీకాంత్ కోమల జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ పవన్ ఇన్సూరెన్స్ జోనల్ మేనేజర్ ఇంతియాజ్, అరవింద్ ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ, బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి , రాఘవ, సిల్మర్థి ఆంజనేయులు, అంజలి , అరవింద్ , హరిణి , ముత్తూట్ ఫిన్ కార్ప్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు .



# డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం




సౌతాఫ్రికా చేతిలో 2-0తో వైట్‌వాష్ అవ్వడం టీమ్ఇండియాకు కోలుకోలేని దెబ్బ అనే చెప్పాలి. సొంతగడ్డపై 408 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం, 25 ఏళ్ల తర్వాత సఫారీల చేతిలో సిరీస్ కోల్పోవడం ఒక ఎత్తైతే, ఇప్పుడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం కావడం మరో ఎత్తు. వరుస ఓటములతో సతమతమవుతున్న భారత జట్టుకు ఇప్పుడు సుదీర్ఘ విరామం లభించింది. సౌతాఫ్రికా సిరీస్ ఓటమితో 2025లో టీమ్ఇండియా టెస్ట్ షెడ్యూల్ ముగిసింది. ఇక భారత జట్టు మళ్లీ వైట్ జెర్సీలో కనిపించాలంటే దాదాపు 8 నెలలు ఆగాల్సిందే. అంటే వచ్చే ఏడాది (2026) జూన్‌లోనే టెస్టు మ్యాచ్ ఉండనుంది. జూన్ 2026లో ఆఫ్గానిస్థాన్?తో భారత్ ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్ డబ్ల్యూటీసీ సైకిల్‌లో భాగం కాదు. ఆ తర్వాత ఆగస్టులో శ్రీలంక పర్యటన, అక్టోబర్, నవంబర్‌లో న్యూజిలాండ్ పర్యటనలతో అసలు సిసలైన టెస్ట్ సీజన్ మొదలవుతుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ సైకిల్‌లో ఆడాల్సిన 18 మ్యాచ్‌లలో ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు పూర్తి కాగా, విన్నింగ్ పాయింట్ పర్సెంటేజీ 48.15 మాత్రమే ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో టీమ్ఇండియా 5వ స్థానానికి పడిపోయింది. ఫైనల్ చేరాలంటే టాప్-2లో ఉండటం తప్పనిసరి. ప్రస్తుతమున్న 48.15 శాతాన్ని కనీసం 60 శాతానికి పెంచుకుంటే తప్ప ఫైనల్ రేసులో నిలవడం కష్టం. ఇది అంత సులువైన విషయం కాదు. టీమ్ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే సమీకరణాలు చాలా కఠినంగా ఉన్నాయి. మిగిలిన 9 టెస్టుల్లో కనీసం 6 మ్యాచ్‌లు గెలవాలి. ఒకవేళ 3 మ్యాచ్‌లు డ్రా అయినా పర్లేదు కానీ, ఒక్క మ్యాచ్ ఓడిపోయినా పరిస్థితి చేజారిపోతుంది. శ్రీలంకలో 2 టెస్టులు, న్యూజిలాండ్‌లో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా జట్టు 5 టెస్టుల సిరీస్ కోసం భారత్?కు రానుంది. విదేశీ గడ్డపై లంక, కివీస్‌ను ఓడించి, సొంతగడ్డపై ఆసీస్‌ను చిత్తు చేస్తే తప్ప ఫైనల్ బెర్త్ ఖాయం కాదు. 2026 ఆగస్టులో శ్రీలంకతో జరిగే 2 టెస్టుల సిరీస్ డబ్ల్యూటీసీలో భాగం. ఆ తర్వాత అక్టోబర్ నవంబర్‌లో న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు ఆడాలి. సొంతగడ్డపైనే మనం కివీస్ చేతిలో ఓడిపోయాం, మరి వారి గడ్డపై గెలవడం అంటే కత్తి మీద సామే. ఇక చివరగా భారత్?లో జరిగే బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (ఆస్ట్రేలియా సిరీస్) నిర్ణయాత్మకం కానుంది. సొంతగడ్డపై ఇతర జట్లే మనల్ని ఓడిస్తున్నప్పుడు, ఆస్ట్రేలియాను ఎదుర్కోవడం పెద్ద సవాలుగా మారుతుంది. 2026లో టీమ్ఇండియా టెస్టులతో పాటు వన్డేలు, టీ20లపై కూడా దృష్టి పెట్టనుంది. జనవరిలో న్యూజిలాండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు, ఫిబ్రవరి, మార్చిలో టీ20 వరల్డ్ కప్ ఉన్నాయి. మొత్తం మీద 2026లో భారత్ కేవలం 5 టెస్టులు (ఆఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్) మాత్రమే ఆడనుంది. ఆసీస్ సిరీస్ ఆ తర్వాత ఉంటుంది. ఈ గ్యాప్?లో టీమ్ఇండియా తమ లోపాలను సరిదిద్దుకుని, స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే

## భారత కోచ్ గంభీర్ సంచలన కామెంట్స్




గువాహటి టెస్టులో సౌతాఫ్రికాపై భారత్ ఘోర ఓటమి చవిచూసింది. 408 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. పరుగుల పరంగా టెస్టు క్రికెట్ చరిత్రలో టీమ్ఇండియాకు ఇదే అతి పెద్ద ఓటమి. దీంతో సౌతాఫ్రికాతో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. అయితే ఈ సిరీస్ ఫలితంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అతడి కోచింగ్ పీరియడ్‌లోనే గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్‌పైనా 3-0తో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. ఒక కోచ్ పీరియడ్‌లో స్వదేశంలో భారత్ రెండుసార్లు క్లీన్‌స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. దీంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అతడు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలే వల్లే జట్టుకు ఈ పరిస్థితి అంటూ నెటిజన్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో రెండో టెస్టు మ్యాచ్ అనంతరం స్వయంగా గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో కోచ్‌గా తన భవిష్యత్ ఏంటని మీడియా ప్రశ్నించగా, గంభీర్ సంచలన కామెంట్స్ చేశాడు. నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే. అంతిమంగా భారత్‌లో క్రికెటే ముఖ్యం. నేను కాదు. ఈ విషయాన్ని నేను కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజే చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నా. అయితే ఇంగ్లాండ్ సిరీస్‌లో అద్భుతమైన ఫలితాలు రాబట్టింది కూడా మేమే అనే విషయాన్ని జనాలు అని మర్చిపోతున్నారు. కానీ అందరూ న్యూజిలాండ్ సిరీస్ గురించే మాట్లాడుతున్నారు'అలా అయితే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ ట్రోఫీలు కూడా గెలిచింది నా కోచింగ్ పీరియడ్‌లోనే. ఇప్పుడున్న జట్టులో కుర్రాళ్లే ఎక్కువ. వాళ్లకు ఉన్న అనుభవం తక్కువ. కుదురుకోవడానికి వాళ్లకు కాస్త సమయం పడుతుందని నేను ఇదివరకే చెప్పాను. కుర్రాళ్లకు ఇంకా టైమ్ ఇవ్వాలి. అయినా ఓటమిపై అందర్నీ నిందించాలి. ఓటమికి అందరిదీ బాధ్యతే' అని గంభీర్ అన్నాడు. తాజా ఓటమితో భారత్ స్వదేశంలో ఆడిన గత 7 మ్యాచ్‌ల్లో ఐదింట ఓటమిపాలైంది. ఇక గంభీర్ హెడ్‌కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 19 టెస్టుల్లో 10 మ్యాచ్‌ల్లో టీమ్ఇండియా ఓడింది. గతేడాది స్వదేశంలో భారత్, న్యూజిలాండ్‌ను ఢీ కొట్టింది. ఆ సిరీస్‌ను కూడా 3- 0తో కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటలోనూ భారత్ విఫలమైంది. ఆసీస్‌తో ఆడిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్ఇండియా 1- 3 కోల్పోయింది. అయితే ఈ ఏడాది యంగ్ ప్లేయర్లతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్ఇండియా మంచి ఫలితం రాబట్టింది. ఐదు మ్యాచ్?ల సిరీస్?ను 2-2తో డ్రా చేసుకుంది. స్వదేశంలో సౌతాఫ్రికాపై వైట్‌వాష్‌కు గురికావడం భారత్‌కు 25ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా సౌతాఫ్రికా 2000 సంవత్సరంలో భారత్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. అంతేకాకుండా ఈ సిరీస్‌లో రెండు టెస్టుల్లోనూ భారత్ నుంచి ఏ ఒక్క బ్యాటర్ కూడా మూడంకెల స్కోర్ అందుకోలేదు. గత 30ఏళ్లలో స్వదేశంలో టెస్టు సిరీస్‌లో టీమ్ఇండియా ప్లేయర్లు సెంచరీ చేయకపోవడం ఇదే తొలిసారి.

# సారీ ఫ్యాన్స్.. క్షమించండి

## టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్



భారత క్రికెట్ అభిమానులకు టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ క్షమాపణలు చెప్పాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయామని, తమను మన్నించాలని కోరాడు. గౌహతి వేదికగా బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో టీమిండియాను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలుపొందింది. వరుసగా రెండో ఏడాది టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. దాంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో దూరమవడంతో వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ జట్టును నడిపించాడు. కానీ 93 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే ఏన్నడు లేని పరాజయాన్ని టీమిండియా చవిచూసింది. ఈ క్రమంలోనే అభిమానులకు క్షమాపణలు చెబుతూ రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పంచుకున్నాడు. 'గత రెండు వారాలుగా మేం సరిగ్గా ఆడలేదనేది నగ్న సత్యం. జట్టుగా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని, కోట్లాది మంది భారతీయుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావాలని కోరుకుంటాం. కానీ ఈ సారి మేం మీ అంచనాలను అందుకోలేకపోయాం. అందుకు మమ్మల్ని క్షమించండి. కానీ క్రీడల్లో ఓటమి ఎప్పుడూ జట్టుగా.. వ్యక్తిగతంగా గుణపాఠం నేర్పుతుంది. మరింత మెరుగవ్వాలని విషయాన్ని సూచిస్తుంది. భారత్ దేశానికి ప్రాతినిథ్యం వహించడం మా జీవితాల్లోనే మాకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఈ జట్టు సామర్థ్యం ఏంటో మాకు తెలుసు. మేం మరింత కష్టపడుతాం. మా ఆటపై మరింత ఫోకస్ పెడ్తాం. వ్యక్తిగతంగా జట్టుగా నేలకు కొట్టిన బంతిలా తిరిగి వస్తాం. మీ అమితమైన మద్దతు, ప్రేమకు ధన్యవాదాలు. జైహింద్'అని పంత్ తన సుదీర్ఘ పోస్ట్‌లో పేర్కొన్నాడు. టెస్ట్ సిరీస్ కోల్పోయిన టీమిండియా.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్ధమవుతోంది. నవంబర్ 30న రాంచీ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తో కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. బుమ్రా, సిరాజ్, శుభ్‌మన్ గిల్‌కు రెస్ట్ ఇచ్చారు. కేఎల్ రాహుల్ భారత జట్టును నడిపించనున్నాడు.




# శ్రీచరణికి కోటి 30 లక్షలు

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) మెగా వేలంలో టీమిండియా స్టార్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణికి రూ. 1.30 కోట్ల జాక్‌పాట్ ధర దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మెగా వేలంలో ఈ కడప బిడ్డను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన శ్రీచరణి కోసం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ రూ.1.30 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకుంది. గత సీజన్‌లోనూ శ్రీ చరణి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడింది. రూ. 50 లక్షల భారీ ధరకు ఈ తెలుగు తేజాన్ని ఢిల్లీ కొనుగోలు చేసింది. డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌లో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన శ్రీ చరణి.. 4 వికెట్లతో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చింది. ఈ అద్భుత ప్రదర్శనతోనే టీమిండియాకు ఆడే అవకాశం అందుకున్న శ్రీచరణి ఏకంగా.. మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైంది. మెగా టోర్నీలో 21 ఏళ్ల శ్రీ చరణి అదరగొట్టింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన ఈ ఆంధ్రా అమ్మాయి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. ఈ 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ముఖ్యంగా సెమీస్, ఫైనల్లో ఆమె కట్టుదిట్టమైన బౌలింగ్ టీమిండియా విజయానికి బాటలు వేసింది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనే వేలంలో శ్రీ చరణి కోట్లు పలికేలా చేసింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి మెగా ఆక్షన్ కాగా.. మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హీలీతో మెగా వేలం ప్రారంభం కాగా.. ఆమెను తీసుకోవడానికి ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో ఆమె తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచింది. మరోసారి ఆమె పేరును వేలం వేసే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేయగా.. కివీస్‌కే చెందిన అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు తీసుకుంది. భారత పేసర్ రేణుకా సింగ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ ఎక్లిస్టోన్‌ను రూ.85 లక్షలకు యూపీ వారియర్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిటైన్ చేసుకుంది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్ట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

# మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ విడుదల

మహిళా క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. మహిళల క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్న మహిళా ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ షెడ్యూల్‌ను వేలం జరిగిన గురువారం నాడే విడుదల చేశారు. సుమారు నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నమెంట్ జనవరి 9, 2026న ప్రారంభమై.. ఫిబ్రవరి 5, 2026న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. మహిళా క్రికెట్‌ను మరింత ముందుకు తీసుకుపోయే ఉద్దేశంతో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించడానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. వేలం జరిగిన రోజే బీసీసీఐ ఈ షెడ్యూల్‌ను కూడా ప్రకటించడం గమనార్హం. గత సీజన్‌లో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు నాలుగు వేర్వేరు నగరాల్లో జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ సారి నిర్వహణ సౌలభ్యం కోసం మ్యాచ్‌లను కేవలం రెండు ప్రముఖ నగరాల్లో మాత్రమే నిర్వహించాలని నిర్ణయించారు. నవీ ముంబైలోని అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన డి.వై. పాటిల్ స్టేడియం ప్రధాన వేదికల్లో ఒకటిగా నిలవనుంది. క్రికెట్ సంస్కృతికి ప్రసిద్ధి చెందిన వడోదర కూడా మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా, స్థానిక క్రికెట్ అభిమానులకు లీగ్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవకాశం లభిస్తుంది. డబ్ల్యూపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి గత మూడు సీజన్లలో టైటిల్ గెలుచుకున్న జట్లు వివరాలు ఇలా ఉన్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ముంబై ఇండియన్స్ మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. ‌2024: స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను కైవసం చేసుకుంది. ‌2025: మళ్లీ ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ను ఓడించి, తమ రెండో టైటిల్‌ను గెలుచుకుంది. డబ్ల్యూపీఎల్‌లో జట్లు లీగ్ దశలో ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. లీగ్ దశలో మొదటి స్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది.

# అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా దీప్తి శర్మ




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం మార్కీ ప్లేయర్స్‌తో ప్రారంభమైంది, ఈ కేటగిరీలో మొత్తం 8 మంది క్రీడాకారులు ఉన్నారు. 7 మార్కీ క్రీడాకారులకు వారి జట్లు లభించాయి, అయితే ఈ రౌండ్‌లో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అలీసా హీలీని ఎవరూ కొనలేదు. ఈ రౌండ్‌లో అత్యంత ఖరీదైన క్రీడాకారిణి ఆల్ రౌండర్ దీప్తి శర్మ, యూపీ వారియర్స్ ఆమె కోసం ఆటీఎం ని ఉపయోగించింది. దీప్తి శర్మ తిరిగి యూపీ వారియర్స్‌కు వెళ్లడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జియోహాట్‌స్టార్‌లో మాట్లాడుతూ, “చాలా బాగుంది. నేను యూపీకి చెందినదాన్ని, కాబట్టి ఏదో ఒక విధంగా ఈ జట్టుతో నాకు అనుబంధం ఉంది. ఇక్కడి నిర్వహణ చాలా బాగుంది. మహిళల ప్రీమియర్ లీగ్ నా ప్రదర్శనను మెరుగుపరచడానికి చాలా సహాయపడింది.” దీప్తి శర్మ మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం జాబితాలో మూడో స్థానంలో ఉంది, ఆమెకు ముందు అలీసా హీలీని ఎవరూ కొనలేదు. హీలీని కొనకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలాసేపు దీప్తిపై కూడా ఏ జట్టు బిడ్ వేయలేదు, చివరకు ఢిల్లీ ఆమెపై ఆమె బేస్ ప్రైస్‌తో బిడ్ వేసింది. ఆ తర్వాత ఏ జట్టు ఆసక్తి చూపించకపోవడంతో ఆమె ఢిల్లీకి అమ్ముడుపోయింది. కానీ యూపీ ఆమెపై ఉపయోగించింది, ఆ తర్వాత ఢిల్లీ తన తుది ధర 3 కోట్ల 20 లక్షల రూపాయలుగా పేర్కొంది. యూపీ ఉపయోగిస్తూ దీప్తిని కొనుగోలు చేసింది. మార్కీ రౌండ్‌లో యూపీ వారియర్స్ ముగ్గురు ఆటగాళ్లను కొనుగోలు చేసింది. దీప్తి శర్మ (3.2 కోట్లు)తోపాటు ఈ రౌండ్‌లో సోఫీ ఎక్లెస్టన్ (85 లక్షలు), మెగ్ లానింగ్ (1.9 కోట్లు)ను కూడా కొనుగోలు చేసింది. ఈ రౌండ్‌లో గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను (సోఫీ డివైన్, రేణుకా సింగ్) తమ జట్టులో భాగం చేసుకుంది. ఆశా శోభనను యుపి వారియర్స్ సొంతం చేసుకుంది. ఇతర జట్లు కూడా శోభనపై ఆసక్తిని వ్యక్తం చేయడంతో ఆమె ధర 30 లక్షల రూపాయల నుంచి 1 కోటి రూపాయలకు పెరిగింది. ఆశా బేస్ ధర 30 లక్షల రూపాయలు ఈ వేలంలో ఆమె మునుపటి ఎడిషన్ కంటే 11 రెట్లు ఎక్కువ డబ్బు అందుకుంది. ఆశా శోభన మార్చి 16, 1991న కేరళలోని త్రివేండ్రంలో జన్మించిన ఆల్ రౌండర్. 34 ఏళ్ల ఆమె ఇప్పటివరకు భారతదేశం తరపున రెండు వన్డేలు, ఆరు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆమె ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022/23, 2023/24 ఎడిషన్‌లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడింది. ఆశా శోభన ఇప్పటివరకు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సిబి తరపున 15 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టింది. ఆమె బ్యాటింగ్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయినప్పటికీ, ఆమెకు ఆ సామర్థ్యం ఉంది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఆశా శోభన దుమ్మురేపింది. గత సంవత్సరం కంటే 11 రెట్లు ఎక్కువ సంపాదించింది. రాబోయే ఎడిషన్ కోసం, ఆమె బేస్ ధర ?30 లక్షలుగా నిర్ణయించింది. ఆమె ధర ?1 కోటికి చేరుకుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | శుక్రవారం 28 నవంబర్ 2025



# ఎల్లమ్మ సినిమా చేయడం లేదు

సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పురంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు... నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటి పలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



### వివాదాలు ఎదురవుతాయని

# ఊహించలేదు

### కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి



తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి-సోదరి-కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమంటే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుండేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.

# ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసింది

సెలబ్రెటీల లైఫ్‌లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్‌కు గురవుతూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ తమ డ్రస్సింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడుతూ ఉంటారు. మరికొంతమంది సర్జరీల విషయంలో ట్రోల్ చేస్తుంటారు తాజాగా ఓ హీరోయిన్‌ను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. సర్జరీల విషయంలో హీరోయిన్‌పై ట్రోల్స్.. దానికి ఆ స్టార్ హీరోయిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అందాల భామ శ్రుతిహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్‌లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్‌లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆ తర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్‌గా రాణిస్తుంది శ్రుతిహాసన్. శ్రుతిహాసన్ అందంపై ట్రోల్స్ వినిపిస్తూ ఉంటాయి. ఆమె అందం కోసం సర్జరీ చేయించుకుందని.. అందుకే ఆమె ఇంత అందంగా ఉందని పలువురు ఆమె పై ట్రోల్స్ చేస్తున్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై స్పందించింది శ్రుతి.. రైనో ప్లాస్టి అనే సర్జరీ గురించి, అలాగే లిప్ ఫిల్లర్స్ గురించి మాట్లాడింది. ఇది నా శరీరం, నా ఇష్టం అలానే నాకు నచ్చిన నిర్ణయం నేను తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది శృతిహాసన్.అలాగే రైనో ప్లాస్టి అనేది ముక్కుకు చేసే సర్జరీ.. అంది అందం కోసమే కాదు అంతకు ముందు నా ముక్కుకు గాయం అయ్యింది అనికోసమే సర్జరీ చేయించుకున్నా అని తెలిపింది శ్రుతి.



# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని

రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.



Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
28 నవంబర్ 2025


# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ

- **శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ గురుమూర్తి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు-తిరుపతి ప్యాసింజర్, గూడూరు-తిరుపతి ప్యాసింజర్, చెన్నై-రేణిగుంట-నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట-గూడూరు, గూడూరు-రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల మాక్ డ్రిల్



- **శాంతి భద్రతల పరిరక్షణకు మక్తల్ లో పోలీసుల మాక్ డ్రిల్**
- **నారాయణపేట అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్....**
- **ప్రజల భద్రత, తక్షణ స్పందన కోసం, మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ.....**

**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 27 :** నారాయణపేట జిల్లా: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు లిమక్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో మక్తల్ పోలీసులు, ప్రత్యేక సాయుధ బలగాలు కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హూల్ హక్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్, హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అనూహ్య పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్, ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై ఎలా ఫైర్ చేయాలి, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, అశోక్ బాబు, రమేష్, రేవతి, శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో లేఔట్

- **శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి, నవంబర్ 27 : శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరిత గతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ పక్రియ చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనుల పై ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉ ండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ,, సూర్యనారాయణమ్మ, తుడా ఈ ఈ రవీంద్రనాథ్, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో వినూత్న కార్యక్రమం




వయోవృద్ధులకు విశిష్ట సన్మానం

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 27 :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఓం ఫర్ ది డిజేబుల్ & @CÙ¦ లిటిల్ సిస్టర్స్ వృద్ధాశ్రమాలకు చెందిన 40 మంది వయోధికులను ప్రత్యేక కార్యక్రమం కోసం కదిలే విమాన హోటల్ కు తీసుకువెళ్లడం జరిగింది. వృద్ధులు ఆనందంగా పాల్గొనేలా చిన్నపాటి ఆటలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించగా, వారికి ఇష్టమైన వంటకాలను ప్రత్యేకంగా వడ్డించారు. ఈ సమావేశం వృద్ధులలో ఉల్లాసాన్ని పెంచడంతో పాటు సామాజిక పరిచయాలను మరో మెట్టుకు తీసుకెళ్లింది. కార్యక్రమం మొత్తం ముగిసిన అనంతరం వారిని గౌరవంగా, క్షేమంగా తిరిగి వృద్ధాశ్రమాలకు చేర్చారు. జిల్లా కలెక్టర్ హరి చందన వీడియో కాల్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించి వయోవృద్ధుల ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో, సంకల్ప ఆర్గనైజేషన్ మరియు వసుంధర డైమండ్స్ సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. వృద్ధుల ముఖాల్లో మెరిసిన చిరునవ్వులే ఈ కార్యక్రమానికి నిజమైన విజయంగా నిలిచాయి.

# మురుగునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో చెత్త తొలగించండి

**ఇంచార్జి జాయింట్ కలెక్టర్,కమిషనర్ ఎన్.మౌర్య**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరంలో ఎక్కడా మురుగునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో చెత్త, మట్టి తొలగించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం 19వ వార్డు లోని దుర్గానగర్, శేషాద్రి నగర్, పోలీస్ క్వార్టర్స్, జడ్జిల క్వార్టర్స్ లలో కార్పొరేటర్ ఆరని సంధ్య, అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ చేశారు. మీ ఇంటికి చెత్త బండి వస్తోందా? కాలువలు శుభ్రం చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడా మురుగునీరు రోడ్లపైకి రాకుండా చెత్త, మట్టి తొలగించాలని, అక్కడక్కడా పాడైపోయిన మురుగు కాలువలు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న గడ్డి, ముళ్ల కంపలను తొలగించాలని తెలిపారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయడం వలన మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని, కావున మీ ఇంటికి వద్దకు వచ్చే మా సిబ్బందికి చెత్త ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, ఏసిపి మధు, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా మారిన మాధవరం గ్రామ రహదారి

**పట్టించుకోని అధికారులు..**



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 27 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధ్వార్ గ్రామంలోని రహదారి లీకేజీ నీటితో అస్తవ్యస్తంగా తయారైందని మాదరం గ్రామస్తులు తెలిపారు. రహదారి అస్తవ్యస్తంగా తయారైందని అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రహదారి గుంతల మాయమైందని గ్రామస్తులు వివరించారు. అధికారులు స్పందించి లీకేజీలను సరిచేయాలని గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ పోతురాజు విగ్రహం ప్రతిష్టాపన

**మాధ్వర్ గ్రామంలో బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన...**



**నేటి సాక్షి,నారాయణపేట :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవార్ గ్రామంలో గురువారం బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని నాలుగు వార్డులలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మాధవార్ గ్రామంలో పోతురాజు విగ్రహాన్ని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధ్వార్ గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెంటర్ ప్రారంబం




**నేటి సాక్షి.కొమురం భీం ఆసిఫాబాద్ :** జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎన్నికల అబ్జర్వర్, వ్యయ అబ్జర్వర్ బిక్షపతి గౌడ్, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి ప్రారంభించారు.

## డీఈఓ ను కలిసిన ఎస్టీయూ నాయకులు

### సంపాదిత సెలవుల కోసం ప్రాతినిధ్యం



**నేటి సాక్షి, కరీంనగర్ :** ఎస్టీయూ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం గురువారం జిల్లా విద్యాధికారిని కలిశారు. వేసవి సెలవుల్లో కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ కోసం ఉపాధ్యాయులకు రావలసిన సంపాదిత సెలవులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే వర్క్ అడ్జస్మెంట్ లో భాగంగా ఇంకా చేయవలసిన సర్దుబాటు చేయాలని, విద్యారంగ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా డీఈఓ మొండయ్య సూచించారు. సంపాదిత సెలవుల విషయం ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ తో మాట్లాడినట్లు, వారు ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్, బాధ్యులు దాసరి శ్రీధర్ నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్,ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీలు



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం : 27 నవంబర్ 2025 : ఈరోజు ELTA తెలంగాణ వారు మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ మరియు ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీలను PMSHRI ZPHS గన్నేరువరం పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు గన్నేరువరం మండల విద్యాధికారి శ్రీ . రామయ్య గారు సర్టిఫికెట్స్ అందజేసి ,జిల్లాస్థాయి పోటీలకు శుభాభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల విద్యాధికారి శ్రీ . రామయ్య గారు , మండల ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గారు, శ్రీమతి వసుంధర గారు మరియు శ్రీమతి శ్రీలత గారు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా దాఖలైన నామినేషన్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 27 తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 48, వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు.సర్పంచ్ స్థానాలకు భీమారం : 10 కథలాపూర్ : 13 మల్లాపూర్ : 6 కోరుట్ల : 6 మెట్ పెల్లి : 8 ఇబ్రహీంపట్నం : 5 వార్డు మెంబర్ స్థానాలకు భీమారం : 11 కథలాపూర్ : 9 మల్లాపూర్ : 1 కోరుట్ల : 5 మెట్ పెల్లి : 5 ఇబ్రహీంపట్నం : 2

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్

- గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్ ఏర్పాటు
- పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్....
- కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు.....




**నేటి సాక్షి, నారాయణపేట, నవంబర్ 27 :** నారాయణ పేట జిల్లా పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దశను పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ గారు స్పష్టం చేశారు. నామినేషన్ల సమయంలో ఎలాంటి అశాంతి, అవకతవకలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది హై అలర్ట్‌లో ఉన్నట్టు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: జిల్లాలోని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద SI, CI లు, డీఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంటుంది అని అన్నారు.కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 BNSS సెక్షన్ అమల్లో ఉంటుంది. అనుమతి పొందిన అభ్యర్థులు మరియు వారి సహాయకులకు మాత్రమే ప్రవేశం. జనసమ్మర్దం, అనవసర గుంపులు, అతి ఉత్సాహ చర్యలపై కఠిన చర్యలు. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు: ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చినట్టు ఎస్పీ గారు తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించావలెను.

### చెక్‌పోస్టులు & వాహన తనిఖీలు:

జిల్లా సరిహద్దు లో 05 బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద మరియు ప్రధాన రహదారుల పై తనిఖీలు మరింత బలోపేతం చేయడం జరిగిందని, అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు. నగదు మరియు విలువైన వస్తువులు తీసుకెళ్ళేటపుడు సంబంధిత రసీదు తప్పనిసరి..

### నివారణ చర్యలు :

గత ఎన్నికల్లో సమస్యలకు కి కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండ్‌ఓవర్ చర్యలు. జిల్లాలో ఉన్న అన్ని లైసెన్స్ ఆయుధాలు తాత్కాలికంగా స్వాధీనం.ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా. పర్యవేక్షణ & పెట్రోలింగ్: మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు. 24x7 పెట్రోలింగ్ ఉంటుందని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి.

### సోషల్ మీడియా నిఘా:

ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేషపూరిత కామెంట్‌లపై కఠిన చర్యలు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాలి రూమర్లు పంచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు.అభ్యర్థులకు ముఖ్య సూచనలు: అనుమతి పొందిన వాహనాలే వినియోగించాలి. లౌడ్‌స్పీకర్ వాడకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి. ర్యాలీలు కుల-మత విభేదాలు రేకెత్తించేలా ఉండకూడదు.నామినేషన్ కేంద్రానికి అభ్యర్థిం అనుమతి పొందిన సహాయకులకే ప్రవేశం. గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించగలరని మనవి ”

# సర్పంచ్ నామినేషన్లకు పటిష్ట బందోబస్తు

- ఎన్నికల నియమాలు తప్పనిసరి: ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో సర్పంచ్ ఎన్నికల తొలి విడత నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో అన్ని కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. కోరుట్ల మండలంలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామాల్లో నామినేషన్ కేంద్రాలను మెట్ పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్‌తో కలిసి పరిశీలించారు. నామినేషన్ సెంటర్ల వద్ద 100 మీటర్ల పరిధిలో జనసమ్మర్ధం, ఊరేగింపులు, ప్రకటనలు నిషేధం చేస్తూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. ఏ చిన్న అవాంఛనీయ పరిస్థితికి అవకాశం ఇవ్వకుండా పోలీసులు స్థిరపడ్డారని ఎస్పీ తెలిపారు.

### ఎన్నికల నియమావళి తప్పనిసరి

నామినేషన్ల సమయంలో అభ్యర్థులు, మద్దతుదారులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని ఎస్పీ సూచించారు. అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి. కుల-మత-వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని హెచ్చరించారు. లౌడ్‌స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరి. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్‌ను వాహనాలపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు.

### అనుమతికి నో.!



నామినేషన్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లను అనుమతించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి అనుచరులు 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే రావాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి కేవలం అభ్యర్థి, మరో ఇద్దరికే ప్రవేశం ఉంటుందని చెప్పారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఈ బందోబస్తు ను కోరుట్ల ఎస్ఐ చిరంజీవి,రెండవ ఎస్ఐ రామచంద్రంలు పర్యవేక్షించారు.

# ర్యాగింగ్ చట్టరీత్యా నేరం-భవిష్యత్తు నాశనం అవుతుంది




- అవగాహన సదస్సులో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్
- డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి- మంచి డాక్టర్లుగా ఎదగాలి
- ర్యాగింగ్‌పై కఠిన హెచ్చరిక
- భవిష్యత్తును పాడు చేసుకోకండని సూచన

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో గురువారం ర్యాగింగ్, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ర్యాగింగ్ చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కళాశాల నుండి బహిష్కరణ, స్కాలర్‌షిప్ రద్దు, భవిష్యత్తులో ప్రభుత్వ%-%ప్రైవేట్ ఉద్యోగాల్లో అనర్హత వంటి భయంకరమైన పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు. ర్యాగింగ్ బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని, గతంలో అనేక విద్యార్థులు జీవితాన్ని కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సీనియర్లు జూనియర్లను భయపెట్టకుండా స్నేహపూర్వకంగా మార్గనిర్దేశనం చేయాలని సూచించారు.



### మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయి డ్రగ్స్‌పై పట్టు సడలదన్న ఎస్పీ

డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తు మీద మచ్చలా మారుతాయని ఎస్పీ హెచ్చరించారు. అలవాటు పడితే చదువు, కెరీర్, వ్యక్తిగత జీవితం మొత్తం దెబ్బతింటుందని, ఇటువంటివి జీవితాన్ని బోల్తా కొట్టించే ప్రమాదకర వ్యసనాలని వివరించారు. మత్తు పదార్థాల గురించి సమాచారం వచ్చిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటారని, ఎవరైనా ఇలాంటి వ్యసనాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను వెంటనే కౌన్సెలింగ్‌కి తీసుకెళ్లాలని చెప్పారు. డ్రగ్స్‌ను పూర్తిగా దూరం పెట్టి..ఉత్తమ వైద్యులుగా ఎదిగి, కళాశాలకు మంచి పేరు తీసుకురండని విద్యార్థులను ప్రోత్సహించారు.

### సురక్షిత క్యాంపస్ కోసం అందరి సహకారం అవసరం౹ యాంటీ ర్యాగింగ్ ప్రతిజ్ఞ

కాలేజీ ప్రాంగణం పూర్తిగా సురక్షిత వాతావరణంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ర్యాగింగ్ ఘటన ఎక్కడైనా ఎదురైతే వెంటనే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. యాంటీ ర్యాగింగ్ కమిటీలను మరింత బలపరచాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం ఎస్పీ యాంటీ-ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో యాంటీ-ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, HOD కాద్రి, అధ్యాపకులు, దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
28 నవంబర్ 2025



# నామినేషన్ కేంద్రాలపై కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష

- ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు - అభ్యర్థులకు పూర్తి సహకారం
- నామినేషన్ కేంద్రాలపై కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష
- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు
- నామినేషన్ కేంద్రాల పరిశీలన - ఏర్పాట్లపై పూర్తి సమీక్ష



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో కలెక్టర్ బి. సత్యప్రసాద్ మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట, కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ప్రతి కేంద్రంలో గెజిట్ నోటిఫికేషన్ మే- రకు రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే అంశాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయని.. ఎంతమంది అభ్యర్థులు ఫారాలు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల దగ్గర నుంచి తెలుసుకున్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో ఒక్క పొరపాటు కూడా చోటుచేసుకోకుండా రికార్డులు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.

### ఎన్నికల నిర్వహణలో పారదర్శకత - అభ్యర్థులకు సక్రమ సౌకర్యాలు

నామినేషన్ల స్వీకరణ, భద్రతా ఏర్పాట్లు, రికార్డు నిర్వహణ, అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన సదు- పాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఆయన, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది అభ్యర్థులకు నామపత్రాలు దాఖలు చేయడంలో పూర్తి సహకారం అందించాలని సూచించారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను పరిశీలించి ఎక్కడా లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఏ సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు.

### ఎన్నికల షెడ్యూల్ వివరాలు - డిసెంబర్ 11న పోలింగ్

తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు నవంబర్ 27 నుంచి 29 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన నిర్వహించబడుతుందని, డిసెంబర్ 3 వరకు ఉపసంహరణకు గడువు ఉంటుందని ప్రకటించారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు, 1172 వార్డుల్లో డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్టు



- చాకచక్యంగా 6 గురు ముద్దాయిలను అరెస్టు చేసిన బాపట్ల సిసిఎస్, అమృతలూరు పోలీసులు
- ముద్దాయిల నుండి రూ.16.5 లక్షల విలువగల 22 ద్విచక్ర వాహనాలు స్వాధీనంలి
- పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించి, సన్మానించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా క్రైమ్ ప్రతినిధి :** బాపట్ల జిల్లాలో వరుసగా చోటుచేసుకున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను బాపట్ల జిల్లా సిసిఎస్ పోలీసులు, అమృతలూరు పోలీసులు సంయుక్తంగా చేదించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చకచక్యంగా అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేసులు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

### కేసు వివరాలు

యద్దనపూడి మండలం, చిమట వారి పాలెం గ్రామంకు చెందిన ధంకసాల సుబ్బారావు, S/o చెంచు రామయ్య (52 సంవత్సరాలు) తన AP 27 BY 9047 నంబర్ గల HF డీలక్స్ బైక్‌ను అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామంలో ది:27.06.25 రాత్రి 20.00 గంటల సమయంలో పార్క్ చెయ్యగా గుర్తు తెలియని వ్యక్తులు దానిని దొంగిలించారని ఇచ్చిన రిపోర్ట్ మేరకు అమర్తలూరు పోలీస్ స్టేషన్ లో Cr.No: 89/2025 u/s 303(2)BNS గా కేసు నమోదు చేయడం జరిగింది.

### ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను ఛేదించిన విధానం

బాపట్ల జిల్లాలో వరుసగా చోటు చేసుకుంటున్న ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ సవాలుగా తీసుకొని బాపట్ల సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ ప్రేమయ్య, అమృతలూరు ఎస్సై రవితేజ లు వారి సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా వరుసగా జరుగుతున్న బైక్ దొంగతనం కేసులను చాకచక్యంగా చేదించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుండి దొంగిలించబడిన 16.5 లక్షల విలువ గల 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చెయ్యడం జరిగింది.

### ముద్దాయిల వివరాలు

1. కొమ్మ వెంకట సాయి S/O రమేష్, వయస్సు 20 సంవత్సరాలు, సీతయ్య నగర్, వినుకొండ 2. కొమ్మ సాయి కృష్ణ S/O రమేష్, వయస్సు 19 సంవత్సరాలు, సీతయ్య నగర్, వినుకొండ 3. సంపంగళి నాని S/O నరసింహారావు, వయసు 18 సంవత్సరాలు, రెడ్డి నగర్ 5వ లైన్, వినుకొండ 4. సయ్యద్ నాగూర్ వలి S/O పెద్దబాజీ, వయసు 20 సంవత్సరాలు, పెద్ద నాసా బజార్, వినుకొండ 5. బండి శివారెడ్డి S/O కోటిరెడ్డి, వయస్సు 32 సంవత్సరాలు, రామాపురం, పొదిలి మండలం, ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు 6. పందుల రమేష్ బాబుS/O జానీ, వయస్సు 26 సంవత్సరాలు, ముట్లగుంట, కాలనీ వినుకొండ.

### ముద్దాయిలు నేరం చేసిన విధానం

ముద్దాయిలు సుమారు రెండు సంవత్సరాల నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి విలాసాలకు డబ్బుల కోసం బైకులు దొంగతనం చేస్తున్నారు. ఇంటి ముందర పార్కింగ్ చేసి ఉన్న బైక్ లను, రైతులు పొలం పనులుకు వెళ్తూ పొలం గట్లు మీద పెట్టిన బైక్ లను దొంగ తాళాలతో లాక్ ఓపెన్ చేసి దొంగతనం చేస్తూ ఉంటారు. దొంగతనం చేసిన బైక్ లను వేరే జిల్లాలకు, తీసుకువెల్లి అక్కడ బైక్ మెకానిక్ షాపులలో అమ్ముతూ ఉంటారు. ముద్దాయిల మీద అంతకుముందు అనేక జిల్లాలలో కూడా కేసులు ఉన్నాయి.

### కేసు చేదించిన పోలీసులకు ప్రశంసా

ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను సమర్ధవంతంగా చేదించి 6 గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 23 ద్విచక్ర వాహనాలను సీజ్ చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 1.సిసిఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్ , 2సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్య 3.సిసిఎస్ ఎస్ఐ రవి ప్రకాష్,4. సిసిఎస్ ఎస్ఐ రాంబాబు,5. సిసిఎస్ కానిస్టేబుల్ కోటేశ్వర రెడ్డి,6. సిసిఎస్ కానిస్టేబుల్ క్రిష్ణ ,7. సిసిఎస్ కానిస్టేబుల్ సురేష్,8. సిసిఎస్ కానిస్టేబుల్ దాసు, 9. సిసిఎస్ కానిస్టేబుల్ చిరంజీవి,10. సిసిఎస్ హెూంగార్డ్ రవూఫ్ ,11. అమర్తలూరు ఎస్సై కె రవితేజ, 12. అమర్తలూరు ఏఎస్ఐ పి సత్యనారాయణమూర్తి, 13. అమర్తలూరు కానిస్టేబుల్ పి అనిల్ కుమార్, 14. అమర్తలూరు హెూంగార్డు టి.రాజేష్ లను జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి కాష్ రివార్డులను అందజేశారు.ఈ పత్రిక సమావేశంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, రేపల్లె డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిసిఎస్ సిఐ ప్రేమయ్య, చుండూరు సిఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# షాది ఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

- నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** షాది ఖానా అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులకు సహాయ సహకారాలు అందిస్తామని బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద ఉన్న షాది ఖానా నూతన ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. తదుపరి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఎన్నిక ప్రారంభం అయింది. ఈ ఎన్నిక లో ప్రెసిడెంట్ గా షేక్ అబ్దుల్ రషీద్ ,సెక్రెటరీ సయ్యద్ ఆజాద్ , షేక్ సిరాజ్, షేక్ గపూర్, సయ్యద్ షమీం పఠాన్ షాహినా ను ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీ సోదరులకు పేదలకు విభాగ వేడుకలు నిర్వహించేందుకు షాది ఖానా ఎంతో ఉపయోగపడుతుందని దానికి అభివృద్ధి చేసేందుకు అడుగడుగునా సహకరిస్తానని అన్నారు. ముస్లిం మైనార్టీ అభివృద్ధి బాటకు మరి ఎంతో ఈ బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ నిర్దిష్టంగా చేపట్టిన ఈ పదవికి సరైన న్యాయం చేస్తామని వారు తెలిపారు. తదుపరి స్థానిక ఎమ్మెల్యేకు ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ, బాపట్ల జిల్లా అధ్యక్షులు పఠాన్ అహ్మద్ బాషా, బాపట్ల నియోజకవర్గం అధ్యక్షులు బాజీ ఖాన్, బాపట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సుభాని, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు సోదరీమణులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ పత్రం అందజేసిన ఎమ్మెల్యే నరేంద్ర



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మినీ అంగన్వాడి సెంటర్స్ ను మెయిన్ అంగన్వాడి సెంటర్స్ గా మార్పు చేస్తూ మినీ అంగన్వాడికార్యకర్తలైనటువంటి నలుగురికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు చేస్తూ బాపట్ల ఎమ్మెల్యే గారీ ఉత్తర్వులు జారీ చేశారు. మరియు అంగన్వాడి సెంటర్లకు సరఫరా అయినటువంటి ఫ్రీ స్కూల్ కిట్స్ ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ఇప్పించటం జరిగింది. మచ్చ వారి పాలెం,సత్యవతి పేట, రజక పేట ,హాస్పిటల్ ఏరియా వారికి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

# ప్రాడిజి విద్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల రూరల్) :** బాపట్ల సూర్యలంక రోడ్డులోని ప్రాడిజి విద్యాలయంలో గురువారం ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది చిన్నారులకు వైద్య బృందం కంటి పరీక్షలు చేసింది. ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్ గో మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చిన్నారులు చాలా చిన్న వయసులోనే కంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన సమయంలో మెరుగైన చికిత్స అందించడం ద్వారా వాటిని పూర్తిగా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. విద్యార్థుల కంటి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్లు శ్రీనివాస రావు, పార్థసారథి, ఉదయ చంద్ర రావు, వరలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పరీక్షలు నిర్వహించిన ఎల్వీ ప్రసాద్ వైద్య సిబ్బంది ఎన్. పిచ్చి రెడ్డి, నవీన్ రాజ్, చందు, యమున, సరళ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం వద్దు - నిదానమే హద్దు



**నేటి సాక్షి ,బాపట్ల జిల్లా, (బాపట్ల రూరల్) :** రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఎంతగానో ఉపయోగపడతాయని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కోళ్లపూడి కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని సూర్యలంక రోడ్డు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ హెచ్చరిక బోర్డును ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వాహన దారులు నిదానంగా ప్రయాణించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చున్నారు.ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాపట్ల పట్టణం మీదుగా జాతీయ రహదారులు వెళ్లడం ద్వారా సుధీర్ఘ ప్రాంతాల నుంచి అతివేగంగా వచ్చే వాహనాల కారణంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి వాహనదారులలో అవగాహన కల్పించడం కోసం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సహాయ సహకారాలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అతివేగం కారణంగా రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతివేగ నియంత్రణ కోసం సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని యువత అతివేగంగా వాహనాలు నడపకుండా అధికారులు తెలిపే సూచనల మేరకు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు కోడి రెక్క రవి, భీమా కోటేశ్వరరావు,నరాలశెట్టి నాగరాజు,పెద్దమళ్ళు శ్రీకాంత్, తన్నీరు గోపి,కొత్త మల్లికార్జునరావు,చామర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## బీజేపీ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే రూ.10 లక్షలు

**బెజ్జంకి బీజేపీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం**

**మాజీ బీజేపీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి**




**నేటి సాక్షి, బెజ్జంకి :** మండల బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు, పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ.3,000 కోట్లు నిలిచిపోయాయని విమర్శించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి పూర్తిగా కేంద్ర నిధుల ద్వారానే జరుగుతోందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అందించిన ఈజీఎస్ పనులు, స్మశానాలు, డంపింగ్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు, ఉజ్వల గ్యాస్, అవాస్ యోజన, విద్య–వైద్య సదుపాయాలు వంటి పథకాలను వివరించారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధులతో బెజ్జంకి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని, సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవమైతే రూ.10 లక్షలు వెంటనే మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బుర్ర మల్లేశం గౌడ్, గైని రాజు, రామచంద్రం, రవి, రాములు, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన..

**రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** తిరుపతి జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్,) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ గురువారం తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం నారవారిపల్లె క్లస్టర్ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా రైసా అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం" ద్వారా అమలు జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ నమూనా క్షేత్రాలను పరిశీలించారు. నారవారిపల్లె క్లస్టర్‌లోని పలు గ్రామాల్లో సాగు జరుగుతున్న ఏటీఎం, ఏ–గ్రేడ్, పీఎండీఎస్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ నమూనా పంటలను పరిశీలిస్తూ, రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగుచేస్తున్న పంటల పెట్టుబడి వ్యయం, దిగుబడి, ఆదాయం వివరాలు, అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రతి రైతును భాగస్వామ్యం చేయాలని, ఈ విధానం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయం వలన వాతావరణ మార్పులకు తట్టుకునే శక్తి పెరగడంతో పాటు, రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా సాగు వ్యయం తగ్గి, ఆదాయం పెరుగుతుందని, నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీపీఎం షణ్ముఖం, అదనపు డీపీఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా యాంకర్ రవిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- ఎంపీడీవో కడవేరుగు ప్రవీణ్**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలో 2వ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూ–ర్తయ్యాయని ఎంపీడీవో కడవేరుగు ప్రవీణ్ తెలిపారు. మొత్తం 24 సర్పంచ్, 210 వార్డు స్థానాలకు ఈసారి ఎన్నికలు జరుగనున్నాయి. మండల వ్యాప్తంగా 28,817 ఓటర్లు ఉన్నారని చెప్పారు. నామినేషన్లు ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు ఆరు క్లస్టర్లలో స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్‌తో పాటు కుల ధ్రువీకరణ, నో డ్యూ సర్టిఫికేట్ తప్పనిసరిగా సమర్పించాలని ఎంపీడీవో సూచించారు.

# మిద్దింటి కిషోర్ ను పరామర్శించిన రాజంపేట ఎంపీ

- మిద్దింటి కిషోర్ ను పరామర్శించిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.
- దేవతనగర్ లో కిషోర్ ఇంటికి వెళ్లి ఎంపీ పరామర్శ..
- హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,.
- నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ..
- వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు..



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 27 :** వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ ను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పరామర్శించారు. గురువారం మదనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎంపీ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సుమారు నెలరోజుల కిందట మిద్దింటి కిషోర్ ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమాదానికి గురై గాయపడ్డారు. తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొంది మదనపల్లి పట్టణంలోని దేవత నగర్ లో ఉన్న తన ఇంటిలో విశ్రాంతి పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ దేవత నగర్ లోని కిషోర్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కొద్దిసేపు ఇద్దరూ పలు రాజకీయాలపై చర్చించారు. వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం చేసే కార్యక్రమాల గురించి మాట్లాడుకున్నారు. ఎంపీ వెంట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, రామసముద్రం మండల కన్వీనర్ కేశవరెడ్డి, సర్పంచులు పి మహేష్ బాబు, శరత్ రెడ్డి, వలసపల్లి నాగరాజ రెడ్డి, వైయస్సార్సీపి యువజన విభాగం అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఖాదర్ యువ ,కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు, వైసిపి నాయకురాలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



- గుంటూరు పశ్చిమలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- రూ.16.44 కోట్ల పనులకు ఒకే రోజు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**నేటి సాక్షి, గుంటూరు జిల్లా ప్రతినిధి :** అభివృద్ధి ,సంక్షేమం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యులు గళ్ళ మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో మొత్తం ₹16.44 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గల్లా మాధవి, మేయర్ రవీంద్ర పాల్గొని శంకుస్థాపన చేసి పనులును ప్రారంభించారు. ఈ తెలుగు స్థాపన రోడ్లు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, వాటర్ పైప్‌లైన్లు వంటి కీలక మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గుంటూరు పశ్చిమలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని,8 డివిజన్లలో 16 కోట్లకు పైగా అభివృద్ధి పనులకి ఒకే రోజు శంకుస్థాపన చేయటం జరిగింది. ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని వెంటనే అంచనాలు తయారు చేయించి మంజూరు చేయడంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కాంట్రాక్టర్లు తీసుకున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలి. అలాగే కార్పొరేషన్ బిల్లులు కూడా వేగంగా క్లియర్ చేయాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర ను కోరుతున్నాను" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. 39వ డివిజన్‌లో మాత్రమే సుమారు ₹ 3 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని, గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి రత్నగిరి, పలకలూరు ప్రాంతాల వరకు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి%–%సంక్షేమం రెండూ మా పశ్చిమ నియోజకవర్గంలో రెండు కన్నుల్లా ముందుకు సాగుతున్నాయి. ప్రజల కోసం నిరంతరం పనిచేయడం కూటమి ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బీజేపీ పార్టీల డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**డివిజన్ వారీగా శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు**

21వ డివిజన్ – ₹1.57 కోట్లు 23వ డివిజన్ – ₹2.74 కోట్లు 25వ డివిజన్ – ₹1.14 కోట్లు 29వ డివిజన్ – ₹1.82 కోట్లు 30వ డివిజన్ – ₹24.5 లక్షలు 33వ డివిజన్ – రోడ్లు, డ్రెయిన్లు – ₹4.24 కోట్లు 35వ డివిజన్ – ₹1.25 కోట్లు 39వ డివిజన్ – ₹3.43 కోట్లు మొత్తం: ₹16.44 కోట్లు

# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలి

- సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను అధికారులు మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నియమించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలకు వెళ్లి అక్కడే ఉండాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి తక్షణమే కలెక్టరేట్ కు సమాచారం పంపాలన్నారు. అధికారులకు కేటాయించిన ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించాలన్నారు. ఈనెల 30వ తేదీన, డిసెంబర్ ఒకటో తేదీన బాపట్ల జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైనన్ని టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామన్నారు. వర్షం రాకముందే ధాన్యం ఆరబెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే ఆర్ఎస్ కె లలో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు సమృద్ధిగా కేటాయించామన్నారు. రైతులు ఎవరు కాల్ చేసినా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జిపిఎస్ నమోదు చేసుకున్న వాహనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 505 వాహనాలను ఆర్ ఎస్ కె ల అనుసంధానించామన్నారు. అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్-ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్సర్వర్లు



- జగిత్యాల జిల్లా కలెక్టర్-ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్సర్వర్లు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు జగిత్యాల జిల్లా పరిశీలకులుగా జనరల్ అబ్సర్వర్ జి. రమేష్, ఎక్స్పెండీచర్ అబ్సర్వర్ ఏం. మనోహర్ లను నియమించబడగా గురువారం కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికల వ్యయ నిర్వహణ, ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ గౌడ్, రేవంత్, మదన్మోహన్ మరియు తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
28 నవంబర్ 2025


# ప్రశాంతంగా తొలి రోజు జిల్లాలో నామినేషన్లు

- 122 గ్రామాల్లో సర్పంచ్, వార్డు లకు నామినేషన్ల దాఖలు
- మొత్తం 48 సర్పంచ్33 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు: కలెక్టర్ సత్యప్రసాద్
- తొలి రోజే ఆసక్తితో అభ్యర్థులు - 48 సర్పంచ్ నామినేషన్లు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో తొలి విడతగా నిర్వహిస్తున్న 122 గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నవంబర్ 27న ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ వెల్లడించిన వివరాల ప్రకారం, మొదటి రోజే సర్పంచ్ పోస్టులకు 48 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భీమారంలో 10, కథలాపూర్‌లో 13, మల్లాపూర్‌లో 6, కోరుట్లలో 6, మెట్‌పల్లి మండల పరిధిలో 8, ఇబ్రహీంపట్నం మండలంలో 5 నామినేషన్లు నమోద య్యాయి. మొదటి రోజే ఇలా గణనీయమైన స్పందన రావడం గ్రామస్థాయి ఎన్నికలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

**వార్డు మెంబర్ లకు 33 నామినేషన్లు - గ్రామాల్లో ఎన్నికల రంగు**

వార్డు మెంబర్ స్థానాలకు మొత్తం 33 నామినేషన్లు స్వీకరించబడ్డాయి. భీమారం మండలంలో 11, కథలాపూర్‌లో 9, మల్లాపూర్‌లో 1, కోరుట్లలో 5, మెట్‌పల్లి మండలంలో 5, ఇబ్రహీంపట్నం మండలంలో 2 నామినేషన్లు వరుసగా నమోదయ్యాయి. ప్రతి గ్రామంలో అభ్యర్థుల ప్రచార తీరులు, స్థానిక సమీకరణలు స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. నామినేషన్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనడంతో అధికారులు నామినేషన్ల స్వీకరణను ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించారు.

**శాంతియుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ- అధికారుల పర్యవేక్షణ**

మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి కేంద్రంలో అధికారులు పర్యవేక్షణ చేసి, అభ్యర్థులకు అవసరమైన సహాయం అందించారని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ రెండో, మూడో రోజుల్లో మరింతగా పెరిగే అవకాశాలున్నాయని కలెక్టర్ అంచనా వేశారు. మొత్తం మీద, జిల్లా వ్యాప్తంగా తొలి రోజు నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగి, ఎన్నికల ఉత్సాహం గ్రామాల్లో మరింతగా పెరుగుతోంది.

# నర్సింహులపేటలో సర్పంచ్ ఎన్నికల సన్నాహాలు



- పార్టీలో నిజమైన కార్యకర్తలకు న్యాయం
- సర్పంచ్ ఎన్నికల్లో వారినే గెలిపించాలని పిలుపు!
- రెడ్యా నాయక్ స్పష్టమైన సందేశం
- గ్రామాల వారీగా వ్యూహరచన
- రిజర్వేషన్ల గందరగోళంపై లోతైన చర్చ!

**నేటి సాక్షి మహబూబాబా ద్ (భూక్యా రవి నాయక్) నవంబర్ 27 :** నర్సింహులపేటలో సర్పంచ్ ఎన్నికల కోసం పార్టీ భారీ వ్యూహాత్మక సమావేశం – నిజమైన కార్యకర్తలకే టికెట్లు, గెలుపు హామీ! నర్సింహులపేట మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల కోసం నిర్వహించిన సన్నాహక సమావేశం రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. మండలంలోని గ్రామాల రాజకీయ పరిస్థితులు, రిజర్వేషన్ మార్పులు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, బూత్ బలోపేతం, ప్రతిపక్షాల కదలికలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకుల్లో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, జాటోత్ దేవేందర్, నెలకుర్తి సత్తిరెడ్డి, బండ బిక్షం రెడ్డి, సువీర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, అల్లిపురపు రవీందర్ రెడ్డి వీరస్వామి గాడిదల కొమురెల్లి శ్రీకాంత్ మధు జైపాల్ రెడ్డి రవి బాబు బాలు రెడ్డి గుగులోత్ రవి నాయక్, బానోత్ సురేష్, మారపంగు వీరన్నతో పాటు అనేక మంది కార్యకర్తలు మరియు గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

**నిజమైన కార్యకర్తలను ముందుకు తేవాలని రెడ్యా నాయక్ స్పష్టం**

సమావేశంలో అత్యంత ప్రధానంగా ప్రతిధ్వనించిన అంశం పార్టీకి నిజంగా సేవ చేసిన, కష్టాలు పడ్డ, ప్రజల్లో తిరిగిన కార్యకర్తలను సర్పంచ్ అభ్యర్థులుగా నిలబెడతామని చేసిన భరోసా రెడ్యా నాయక్ సమావేశం అంతటా ఒకే విషయాన్ని స్పష్టంగా చెప్పారు "సర్పంచ్ అభ్యర్థిత్వం అంటే తాత్కాలిక రాజకీయ హోదా కాదు. ఎప్పటికప్పుడు ప్రజలకు దగ్గరగా ఉండే నిజమైన కార్యకర్తలను గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. అందరూ కలిసి, ఒకే కుటుంబంలా పనిచేయాలి. గెలుపు సాధ్యం కావాలంటే ఐక్యతే ప్రధాన బలం."

**గ్రామాల వారీగా పూర్తి పరిశీలన - ఎవరు బలమైన అభ్యర్థి?**

ప్రతి గ్రామంలో పార్టీ బలం,కార్యకర్తల పట్టుదల,సోషల్ కాంబినేషన్లు, రిజర్వేషన్ నిర్మాణం, ప్రత్యర్థుల ప్రభావం, గత ఎన్నికల ఫలితాలు ఇవన్నీ వేర్వేరు నాయకులు వివరించడంతో విస్తృతమైన గ్రామా–పరిశీలన చేపట్టబడింది. కొన్నిచోట్ల రిజర్వేషన్ మార్పులు, హైకోర్టు వివాదాలు ప్రభావితం చేస్తుండటంతో వాటికి ప్రత్యేక వ్యూహాలు రూపొందించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతుక్రియాశీల కార్యకర్తలకు ప్రాధాన్యం సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు: పార్టీకి ఇన్నేళ్లు పనిచేసిన, సమస్యలు పరిష్కరించిన, గ్రామంలో పేరు ఉన్న కార్యకర్తలకే టికెట్లు.డబ్బు, ఒత్తిడి, లాబీయింగ్ఇవి ఏవీ ఈసారి పనిచేయవు. అభ్యర్థుల ఎంపికలో గ్రామ సమితుల అభిప్రాయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలి. బూత్ టీమ్‌లను పునర్వ్యవస్థీకరించి, ప్రతి బూత్‌ను బలపరచాలి

**కార్యచరణలో ఏకగ్రీవత - "కలిసి పనిచేస్తే ఓటమి అసాధ్యం!"**

నాయకులు మరియు కార్యకర్తలు సమావేశంలో ఏకగ్రీవంగా అభిప్రాయం వ్యక్తం చేశారుచీ ఏ గ్రామం లోనైనా నాయకులు–కార్యకర్తలు కలిసి పనిచేస్తే సర్పంచ్ సీటు పార్టీదే అవుతుంది.అందుకోసం ఇంటింటా ప్రచారం, డోర్–టూ–డోర్ అవగాహన కార్యక్రమాలు, అభివృద్ధి పనుల వివరాలు ప్రజలకు చేరవేయడం వంటి కార్యక్రమాలను సంయుక్తంగా చేయాలని నిర్ణయించారు.

సర్పంచ్ ఎన్నికలకు నర్సింహులపేట పూర్తిగా సిద్ధం!

సమావేశం సమాప్తి సమయంలో మొత్తం నాయకత్వం ఒక మాట చెప్పింది నర్సింహులపేటలో సర్పంచ్ ఎన్నికలు ఈసారి పార్టీకి శక్తి పరీక్ష. అన్ని గ్రామాల్లో గెలుపు లక్ష్యంగా, కార్యకర్తలే ప్రధాన బలం.అందరూ కలిసి పనిచేయాలన్న సంకల్పంతో సమావేశం లో కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలి
- నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్



**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో గురువారం మెట్ పల్లి మండలం గొర్రెపల్లి, సాతారం, మల్లాపూర్ మండలంలో మొగిలి పేట, రాఘవపేట, కుస్తాపూర్, కొత్త దాంరాజ్ పల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పరిశీలించారు. ఈ సంధర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు. నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్రమం తప్పకుండా పాటించాలని, అదే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ గీతాలాపన కార్యక్రమం

**భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గీత విద్యాలయం లో**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గీత విద్యాలయం పాఠశాలలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %రాజూ% రాజు మరియు సభ్యులు పాల్గొని స్థానిక గీత విద్యాలయం ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వందేమాతర గీతాన్ని ఆలపింపజేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వందేమాతర గేయం భారతీయులందరికీ స్ఫూర్తినిచ్చిన గేయమని 1875లో బంకించంద్ర చటర్జీ దీని రాశాడని ఇప్పటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంవత్సరం పాటు కేంద్ర ప్రభుత్వము ఉత్సవాలను నిర్వహిస్తుందని ప్రతి భారతీయుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథ కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ నరేందుల శ్రీనివాస్ గాదాసు భూమన్న కొత్తకొండ బాలన్న తునికి అంజన్న ఆర్ఎస్ఎస్ వీరన్న బొందుకూరి శ్రీనివాస్ గీత విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మరియు వారి ఉపాధ్యాయ బృందం ,అశోక్ రావు వద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

**కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఎఎ**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 27:** (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 23 వ డివిజన్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో NMC అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, NMC మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కడియాల ఇందిరా మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండలపు రమేష్ , గోలి శ్రీనివాస్ , గోలి విజయ లక్ష్మి, నవ్య , రాణి, అనుపమ, జ్యోతి, సతీష్ మరియు మహిళ కార్యకర్తలు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ కండువా కప్పుకున్న కాంగ్రెస్ నాయకులు

**పార్టీలోకి ఆహ్వానించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ :** BRS పార్టీ విధి విధానాలు ఎమ్మెల్యే గారు చేసే కార్యక్రమాలు,పార్టీ కార్యకర్తలపై చూపే అభిమానం,ఆప్యాయత చూసి ఆకర్షితులైన రెబ్బెన మండలం, కైరిగూడ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ సుబ్బారావు నాయక్ గారి ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు 30 మంది ఈరోజు MLA క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన BRS మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు,నాయకులు ధరావత్ రవీందర్, ఎర్రవేని వెంకటేష్, సీతారాం, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు మాటలను వక్రీకరిస్తే సహించం

**మాజీ మంత్రి హరిష్ రావు సవాల్ కు సిఎం లేదా స్దానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి**

**స్దాయుని మించి మాట్లాడితే తగిన శాస్తి చెప్పకతప్పదు**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి లేదా స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ సమాదానం చేప్పాలి కానీ స్దాయుని మించి మాజీ మంత్రి హరిష్ రావు పై పరుష పదజాలంతో తమ స్దాయుని మించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడి, హరిష్ రావు దిష్టి బోమ్మను దహనం చేయాడాన్ని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఖండించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హరిష్ రావు దూషించి దిషబోమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై గోదావరిఖని 1 టౌన్ లో ఫిర్యాదు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ... రామగుండానికి 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో అమ్మోదం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చోప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట మాకు 5 రూపాయలకే దోరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రెవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ 10 వేల 880 కోట్ల రూపాయలు తో ప్లాంటు నిర్మాణం అంటే ఒక్క యూనిట్ 8 రూపాయలు పడే అవకాశం ఉందని ఈ విషయం పై మాట్లాడినా మాజీ మంత్రి హరిష్ రావు దిష్టి బోమ్మను స్దానిక కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైంది కాదన్నారు. హరిష్ రావు దిష్టి బోమ్మ దహనం చేసిన కేసు నమ్మెదు చేసి తగినచర్యలు తీసుకోవాన్నారు. కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్ ,కల్వచర్ల కృష్ణ వేణీ, బాదే అంజలి, గాధం విజయ, నాయకులు అచ్చె వేణు, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు, మారుతి, జక్కుల తిరుపతి, మేడి సదానందం, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, బుర్ర శంకర్, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ బాలరాజు పద్మ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ మహెూత్సవం..

**మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వారి కుమారుడు కన్నె స్వామి అడువాల సాయి మణి ఆధ్వర్యంలో..**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ హరహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మహపడిపూజ మహెూత్సవం మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురుస్వామిలు నీలం దశరథ రెడ్డి, మానల కిషన్, లక్ష్మీపతి , ఆధ్వర్యంలో మహాపడి పూజ మహెూత్సవం స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు. 18 పడిమెట్లకు పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవాలయం ప్రాంగణంలో . అయ్యప్ప శరణు ఘోషతో స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దేవాలయం మార్మోగింది. ఈ మహపడిపూజ మహెూత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడువాల Absolutely (28వ గురు స్వామి ), అడువాల సాయి మణి (కన్నె స్వామి) అయ్యప్ప స్వామి దీక్ష పరులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చింది



**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు గురువారం మండలంలోని కట్టెకిద్ద వెంకటాపురంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమంతో పాటుగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి నెరవేర్చిందని అన్నారు రైతులను ఆదుకునే దిశగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని తెలిపారు అందులో భాగంగానే రామచంద్రాపురం మండలం కే.కే.వి పురం పంచాయతీలో అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు మండలంలో 4307 మంది రైతులు 2 కోట్ల 91 లక్షల రూపాయలు లబ్ధి పొందినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సు-ఖీభవ పథకం అందేలా చూస్తున్నామన్నారు అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులైన రైతుల ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం గూర్చి వివరించారు కే.కే.వి పురం పంచాయతీలో ఉన్న బీసీ హాస్టల్ ను గత వైసిపి ప్రభుత్వంలో చెవిరెడ్డి తుమ్మలగుంట లోకి మార్చుకున్నరని తెలిపారు గతంలోనే నేను కలెక్టర్ కి రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదులు చేశాను... అయినప్పటికీ ఎవరు స్పందించలేదని వాపోయారు ఇప్పుడు అదే బీసీ హాస్టల్ ను... ఇదే పంచాయతీకి తేవడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి, కార్యదర్శి రావిళ్ళ గిరిబాబు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు, కోశాధికారి ఉమాపతి నాయుడు, ఉపాధ్యక్షులు కొట్టే గిరిధర్ రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, నాయకులు నీలకంఠ చౌదరి కొట్టే నరసింహా రెడ్డి, జెడి జగన్,కోరా హరిప్రసాద్, ఓరుగంటి మునెయ్య కొల్లం గుంట మునిరామిరెడ్డి, రాఘవేంద్ర నాయుడు, మధు,జీవరత్నం, వంశీ కృష్ణ,ముని మోహన్, శివశంకర్ , రవి ప్రసాద్,ఎమ్మార్వో మధుసూదన్ రావు,ఎంపిడిఓ పులిరామ్ సింగ్, మండల వ్యవసాయ అధికారి మమత, కమ్మపల్లి మెడికల్ ఆఫీసర్ ఛత్రప్రకాష్ రెడ్డి, ఎపియం గురుమూర్తి, అంగన్వాడీ సూపర్ వైజర్ మనీలా, సెక్రటరీ ఝాన్సీ, హౌసింగ్ ఎఈ ఉమామహేశ్వరరావు,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరగాలి

- **మేడిపల్లి వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**నేటి సాక్షి - మేడిపెల్లి ( రాధారపు నర్సయ్య ) :** వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం మేడిపెల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని స్పష్టం చేశారు. కేంద్రాల్లో తూకం పద్ధతి, ధాన్యం స్వీకరణ, రైతులకు అవసరమైన సదుపాయాలపై సమగ్రంగా విచారణ చేశారు.

**తేమ శాతం తప్పనిసరి - నాణ్యతపై సడలింపు లేదు**

కొనుగోలు కేంద్రాలకు చేరే ప్రతి వరి ధాన్యాన్ని తప్పనిసరిగా 17% తేమ శాతంతోనే స్వీకరించాలని అధికారులు పాటించాల్సిన నిబంధనలను కలెక్టర్ మ-రోసారి గుర్తు చేశారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఏ విధమైన నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన హెచ్చరించారు. రైతులు కూడా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ధాన్యం తీసుకు రావాలని సూచించారు.

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి**

కొనుగోలు కేంద్రాల్లో చేరిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వాహనాల ద్వారా రైస్‌మిల్లులకు తరలించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. క్లస్టర్ అధికారులకు కేటాయించిన కేంద్రాల్లో యంత్రాల పనితీరు, ధాన్యం తూకాలు, కొనుగోలు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందించేందుకు తగిన చర్యలు



- **విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు తగిన చర్యలు**
- **జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** గురువారం రోజున సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత సందర్శించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర (రెవిన్యూ) విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేయాలని తెలిపారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ చేస్తున్నారా లేదా రిజిస్టర్ను పరిశీలించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. పాఠశాల చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు రాని విద్యార్థుల వివరాల, తగిన కారణాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు

**విద్యార్థిని ఇంటికెళ్లిన అదనపు కలెక్టర్**

పాఠశాలకు సరిగ్గా హాజరు కాని విద్యార్థిని పచునూరి అక్షిత ఇంటికి అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా వెళ్లి బడికి రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని ఆమెకి కౌన్సెలింగ్ ఇచ్చి అక్షిత ను ప్రతిరోజు బడికి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ తహసిల్దార్ వహియెుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత తెలిపారు. గురువారం రోజున సారంగాపూర్ మండల కేంద్రంలో కోనాపూర్, ఆర్పపల్లి, ధర్మానాయక్ తండా, రంగపేట, నాగునూర్, లచ్చక్క పేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ**

కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వహీయోద్దీన్, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 'బాలలం మేము బాలలం' పాట ఆవిష్కరణ

- **గుండారం ఎంపీపీఎస్‌లో 'బాలలం మేము బాలలం' పాట ఆవిష్కరణ**




**నేటి సాక్షి, బెజ్జంకి :** గుండారం ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన 'బాలలం మేము బాలలం' ఆడియో-వీడియో పాటను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి మహాలక్ష్మీ మాట్లాడుతూ విద్యతో పాటు వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు. వారి కోసం ఎంత చేసినా తక్కువే. పిల్లల్లో ప్రతిభను వెలికితీయడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవ ప్రశంసనీయం," అని ఆమె పేర్కొన్నారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయని ఆమె అన్నారు. పాట రచయిత ఉండ్రాళ్ల రాజేశం మాట్లాడుతూ, "పిల్లల స్వచ్ఛమైన భావాలకు దగ్గరగా ఉండే మరిన్ని రచనలు చేస్తాను" అని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ల తిరుపతి, శ్రీనివాస్, రామంచ రవీందర్, చౌదారం తిరుపతి, రాజేందర్, తిరుమలేశ్, సంధ్యారాణి, అనిత, శిరీష, హరీష్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
28 నవంబర్ 2025


# పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించండి



- ఎన్నికల సిద్ధతపై డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ లో పూర్తి సమీక్ష

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో జరిగిన ఈ సమావేశంలో నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత, పార్టీల కార్యకలాపాల పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి అంశాలు ప్రధాన చర్చకు వచ్చాయి. నామినేషన్ల సమయంలో అభ్యర్థుల మధ్య తగువులు, గ్రూపుల మధ్య ఉద్రిక్తతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు ముమ్మరం చేయాలని డీజీపీ స్పష్టం చేశారు. గ్రామాల్లో పాత పెండింగ్ విభేదాలు,ఇతర సమస్యలు, గత ఎన్నికల్లో నమోదైన చిన్న చిన్న ఘర్షణలు అన్నీ ఈసారి కూడా తిరగబెట్టే అవకాశం ఉండటంతో వాటిని ఇప్పటికే గుర్తించి ప్రత్యేక మానిటరింగ్ టీములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి - రౌడీషీటర్లపై కఠిన చర్యలు**

డీజీపీ మాట్లాడుతూ–పోలింగ్ రోజున శాంతి భద్రతలు భంగం కాకుండా పోలీసులు ముందుగానే ప్లాన్ చేసుకోవాలిని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో మద్యం సరఫరా, డబ్బు పంపిణీ, ఓటర్లపై ఒత్తిడి, రాత్రిపూట గుంపులుగా తిరగడం వంటి అక్రమాలు ఎక్కువగా జరిగాయని గుర్తు చేశారు. ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక బందోబస్తులో ఉంచాలని స్పష్టం చేశారు. ఎన్నికల వేళ తరచుగా సమస్యలకు కారణమయ్యే రౌడీషీటర్లు, గుంపులుగా తిరిగే సమస్యలు సృష్టించే నేరస్తులు,రాజకీయాలకు అనుబంధంగా ఉండే పాత నేరస్తులను తక్షణమే బైండోవర్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు, స్క్రూటినీ, ఉపసంహరణ ౹ ఈ మూడు దశల్లో కూడా పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. అభ్యర్థుల ర్యాలీలు, మోటార్ సైకిల్ ర్యాలీలు, పార్టీ కార్యాలయాల వద్ద గుంపులు కట్టడం వంటి వాటిపై కూడా కట్టుదిట్టంగా నిఘా పెట్టాలని ఆదేశించారు.

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నివేదిక సమర్పణ -జగిత్యాలలో అదనపు బందోబస్తు**

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ కూడా పాల్గొని, జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను డీజీపీకి వివరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఎన్నికలకు వెళ్తున్నాయి, ఎక్కడ సమస్యలు వచ్చే అవకాశం ఉంది, ఏయే సమస్యాత్మక గ్రామాలు గా ఉన్నాయో వివరించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అదనపు పికెట్లతో పాటు, క్రిటికల్ గ్రామాల్లో రాత్రి పూట పట్రోలింగ్ పెంచినట్లు చెప్పారు. ఎన్నికల సీజన్‌లో గుంపులు ఏర్పడకుండా, రాజకీయ నాయకులు, కార్యకర్తలపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు ప్రత్యేక టీములు పని చేస్తున్నాయన్నారు. విజేతల ర్యాలీలు, మోజులు, హోరులు వంటి వాటి సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ప్లాన్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, డీఎస్పీ వెంకట రమణ, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7వ ఉచిత వైద్య శిబిరం



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 27 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. BKR ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ వైద్య బృందం చే గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిలాపూర్లో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ...ఉచిత మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపా రు. నేటి సమాజాని మెడికవర్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని,తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డీ , కావాలి గణేష్ , ప్రేమ్ కుమార్ , షఫీ , రాము యాదవ్ , గజా , లింగం గౌడ్ , ఎరువా ప్రదీప్ రెడ్డీ, సతీష్ రెడ్డీ, వినోద్ రెడ్డీ, సుధీర్ రెడ్డీ, నవీన్ రెడ్డీ, ప్రదీప్ రెడ్డీ, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డీ, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డీ, జైపాల్ రెడ్డి,కాలనీ వాసులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి విద్యార్థులకు మోడల్ టెస్ట్...



- అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు
- టీజేయు విలేకర్లను అభినందించిన సీఐ ఈ హరికృష్ణ

**నేటి సాక్షిబీకమలాపూర్ :** తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో మండల్ లెవల్ ఎస్ ఎస్ సి మోడల్ టెస్ట్ కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు కమలాపూర్ మండల పరిధిలోని పదవ తరగతి ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 300 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపూర్ సీఐ ఈ హరికృష్ణ హాజరై మాట్లాడుతూ మార్చి లో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధం చేయుట కొరకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీయుటకు టీజేయు కమలాపూర్ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించడం గొప్ప విషయమని వారిని అభినందించారు. ఈ పోటీలో ప్రధమ బహుమతి కాకతీయ హై స్కూల్ విద్యార్థిని సలుపాల నేహా, ద్వితీయ బహుమతి ఎంజేపి గర్ల్స్ విద్యార్థిని కుక్కల మహాలక్ష్మి,తిప్పారపు జాహ్నవి,తృతీయ బహుమతి విశ్వ భారతి హై స్కూల్ కి చెందిన విద్యార్థిని తుమ్మ శ్రీజ,ఎంజేపి బాయ్స్ స్కూల్ కి చెందిన విద్యార్థి బండి శివప్రసాద్ లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ పోటీలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సీఐ ఈ హరికృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ తోగరి హన్మయ్య తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు,వెంగళ విజయ్, జూపాక విక్రం,కుమ్మరి ప్రకాష్,ఎండీ సందాని,ఎర్రం రమేష్, పుల్ల సందీప్, డాకూరి రాజశేఖర్,ఎర్రం రంజిత్,ఎలిమి రాజు,కొలుగూరి లక్ష్మణ్, పెర్క కళ్యాణ్,స్నేహ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారామ్ రెడ్డి, మరియు మాజీ ఎంపీపి మాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు అంతా సిద్ధం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన : సాధారణ ఎన్నికల పరిశీలన అధికారి కొర్రా లక్ష్మీ



**నేటిసాక్షి, నల్లగొండ :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి నల్లగొండ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కురాలుగా నియమితులైన ఐఏఎస్ అధికారి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కొర్రా లక్ష్మికి వివరించారు. గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి నల్లగొండ కలెక్టర్ కార్యాలయంకు రాగా జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. పరిశీలకురాలు కొర్ర లక్ష్మి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి నార్కెట్ పల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని, అనంతరం చిట్యాల మండలం, వెలిమినేడులో గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్ లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ ఓ గదులను, మెటీరియల్ ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిలో రైతుల పట్టాల సమస్యలను వెంటనే తీర్చాలి

**విలేకరుల సమావేశంలో జీడయ్య యాదవ్, సందాల శంభయ్య**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ప్రోగ్రాం లో భాగంగా సేద్యంలో ఉండి పట్టా కానటువంటి రైతులందరూ దరఖాస్తు చేసుకొని, మండలంలోని దామరచర్ల తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ల చెప్పులు అరిగేలా తిరిగిన పనులు చేయకుండా నిర్లక్ష్యం వహించడం దారుణామని బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, భూభారతిలో పట్ట కొరకు దరఖాస్తు చేసుకున్నటువంటి అనేక మంది రైతులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ నెలల తరబడి రైతుల కాళ్ళ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా కూడా, ఇంతవరకు పట్టా చేయకపోవడం పట్ల రైతులు నరకయాతన అనుభవస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారు. కార్యాలయంలో రైతులు నేరుగా అధికారుల దగ్గరికి వెళ్లి కలిసినప్పటికీ పని కాకపోవడం వలన ఏజెంట్ల ద్వారా వెళ్తేనే పని అవుతుందని రైతులు అనుకుం టున్నారని అన్నారు. కార్యాలయంలో అసలు రెవిన్యూ ఉద్యోగులు పక్కనపెట్టి ఏజెంట్లే ఈ భూభారతి ఫైళ్ళని మొత్తం చూస్తుండడం వలన, అసలు రెవిన్యూ ఉద్యోగులకు పని లేకుండా పోతుందని, భూభారతిలో దరఖాస్తు పెట్టుకున్నటువంటి రైతులు ఏజెంట్ల ద్వారా వ్యక్తిగతంగా అధికారులను కలిస్తేనే వారి యొక్క ఫైళ్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంకు పంపుతున్నారని, ఎవరైతే రైతులు కలవకుండా సర్వే అయి-౹పోయిందని, ఇంక మాకు ఏ ఇబ్బంది లేదు పట్టా వస్తది అని అనుకుంటున్నారో వారి యొక్క ఫైలు తాసిల్దార్ కార్యాలయంలోనే పెండింగ్లో ఉండటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విధంగా దామరచర్ల తహశీల్దార్ కార్యాలయం లోకి సామాన్య ప్రజలు నేరుగా వెళ్లి పని చేయించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, ఈ విషయం పట్ల రైతులు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వారి వారి గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భూభారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతుకి తహశీల్దార్ కార్యాలయంకి వెళ్లకుండానే పట్టా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్డీ ఖాదర్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఎస్ కే సద్దాం, బీసీ సంఘం నాయకులు మధు గౌడ్, బిసి యోజన సంఘం మండల అధ్యక్షులు ఎర్ర మాద కుమార్, అశోక్, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు...

**అకమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక**



**నేటి సాక్షిబీకమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం లోని పలు గ్రామాల నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. గోపాలపురం గ్రామం నుండి బిజెపి పార్టీకి చెందిన మామిడాల అశోక్ తన అనుచరులు 50 మందితో హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే శనిగరం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన బండి గణేష్ ముదిరాజ్ తన అనుచరులు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పం చులను గెలిపించడానికి సర్వశక్తుల కృషి చేస్తామని మామిడాల అశోక్,బండి గణేష్ ముదిరాజ్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్,బాలసాని రమేష్ గౌడ్,తడక శ్రీకాంత్, డా" మౌటం కుమారస్వామి,మాట్ల రమేష్,చెరిపెల్లి రామచంద్రం, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి,విష్ణుదాసు వంశీధర్ రావు, కొండ రమేష్, ఆకినపల్లి బిక్షపతి,పుల్ల శోభన్,గడల కొమురెల్లి,పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.